# మానవసేవే మాధవసేవ



**తిరువూరు,జూలై 22 (వార్తాప్రభ) :** యన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం మునుకుళ్ల పట్టణ వాస్తవ్యులు శీలం నాగిరెడ్డి కుటుంబ సభ్యులు తిరువూరు పట్టణం లోని భగవాన్ శ్రీ రమణ స్వచ్ఛంద సేవా సంస్థ లోని దివ్యాంగుల కు వృద్ధుల కు అనాధ బాలల కు మానవ సేవయే మాధవ సేవ అన్న స్ఫూర్తి తో తమ వంతు కర్తవ్యం గా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వారికి ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియ జేసారు

# నాన్న క్షేమం ఆందోళన చెందవద్దు

**-ముద్రగడ తనయుడు వీర రాఘవరావు**



**కిర్లంపూడి,జూలై 22 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి వైసిపి పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం నిలకడగానే ఉందని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తనయుడు ముద్రగడ వీరు రాఘవరావు (బాలు) తెలిపారు. హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని,ఆయన యోగా క్షేమాలు తమ్ముడు గిరి బాబు చూస్తున్నారని అన్నారు. ముద్రగడ పద్మనాభంను చూసేందుకు ఎవరు హైదరాబాద్ వెల్లవద్దని కోరారు.మీ అందరి అభిమానాలతో, దేవుని దీవెనలతో నాన్న ఆరోగ్యంగా తిరిగి వస్తారని, ఆయన తెలిపారు.

# మరిడమ్మను దర్శించుకున్న డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు



**కాకినాడ,జూలై 22 (వార్తాప్రభ) :** పెద్దాపురం మరిడమ్మ అమ్మవారిని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆలయ మండపంలో ఆశీర్వచనం,ఈవో విజయలక్ష్మి అమ్మవారి చిత్రపటం,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# యుద్ధ వాతావరణం నెలకొన్న మున్సిపల్ సమావేశం



**తిరువూరు,జూలై 22 (వార్తాప్రభ) :** మున్సిపల్ సమావేశం చైర్మన్ కొలిగా పోగు నిర్మల అధ్యక్షతన సమావేశం యుద్ధ వాతావరణం నెలకొంది ఎజెండాల పొందుపరిచిన అంశాలను చదువుతుండగా ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బీరువాళ్ళ బాబు ఎజెండా కాపీలో పొందుపరచిన అంశాలు 20 మంది సభ్యులకు తెలియ చేయకుండా ఏకపక్ష నిర్ణయంతో అజెండా పొందుపరిచారు 20 వార్డులు ఉండగా ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్ల వార్డుకు అభివృద్ధి నిమిత్తం ఒక్క రూపాయి ఇవ్వకుండా వచ్చిన రెండు కోట్ల 50 లక్షలు రూపాయలు అధికార పార్టీ 10వార్డులకు వార్డులకు కేటాయించడం ఏమిటి అని అధికార పార్టీ సభ్యులు నిలదీశారు అధికార తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ హుస్సేన్ సమాధానం ఇస్తూ గత నాలుగు సంవత్సరాల లో మీరు చైర్మన్ గా ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీ సభ్యులకు మీరు గౌరవం ఇవ్వలేదు అభివృద్ధి నిమిత్తం ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా చేసింది వైసీపీ పార్టీ మాకు అందరూ సమానమే అన్ని వార్డులకు కౌన్సిలింగ్ సమావేశం తర్వాత మాట్లాడుదాం అనుకునే లోపు ప్రతిపక్ష వైసిపి కౌన్సిలర్లు మా మహిళా కౌన్సిలర్లను అగౌరపరిచారు అంటూ నినాదాలు చేస్తూ చైర్మన్ పీఠం వద్దకు వచ్చి ఎజెండా కాపీలు చించివేశారు మేము ఈ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని బయటికి వెళ్లిపోయారు అర్ధాంతరంగా ముగిసిన కౌన్సిలింగ్ సమావేశం

# భారీ వర్షాలపై మున్సిపల్ కమిషనర్ లోవరాజు విపత్తు ప్రమాద తగ్గింపు సమీక్ష




**నందిగామ,జూలై 22 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఆదేశాల మేరకు డిసాస్టర్ రిస్క్ రిడక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం (విపత్తు ప్రమాద తగ్గింపు శిక్షణ కార్యక్రమము) నందిగామ పురపాలక సంఘం ఆధ్వర్యంలో "బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్" నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ లోవ రాజు మాట్లాడుతూ రానున్న 5 రోజులలో బంగాళాఖాతంలో అల్పపీడ నం వల్ల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నదని, నందిగామ పురపాలక సంఘం పరిధిలో లోతట్టు ప్రాంతాలలో నష్టములు సంబవి ంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది అని తెలిపారు. అంతేకాకుండా శిధిలావస్థలో వున్నా ఇండ్లను గుర్తించి సురక్షిత ప్రాంతా లకు తరలించుటకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పురపాలక సంఘం పరిధిలో అత్యవసర సేవల క్రింద ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సచివాలయ సిబ్బందిని కార్యాలయము నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ నందు షిఫ్ట్ వారిగా విధులు నిర్వర్తించుటకు గాను నియమించారు. ఈ కార్యక్రమములో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. ఫణి శ్రీనివాసరావు, మేజేజర్ దేవి , టౌన్ ప్లానింగ్ సూపర్ వైసర్ ప్రసాద్ , కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పెడన పట్టణాభివృద్ధికి రెండు కోట్ల 20 లక్షలు మంజూరు..

**● ప్రకటించిన మున్సిపల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ**





**పెడన,జూలై 22 (వార్తాప్రభ) :** పెడున పట్టణాభివృద్ధికి రెండు కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చూస్తున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రకటించారు.పెడన నియోజకవర్గం పెడన పట్టణం లోని 7, 8వ వార్డులలో నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు....ఇంటింటికీ టీడీపీ" కార్యక్రమంలో మున్సిపల్ పట్టణాభివృద్ధిశాఖామాత్యులు పొంగూరు నారాయణ తో కలసి పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక మార్కెట్ యార్డులో కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన నాయకులు కార్యకర్తలసమావేశంలో పెడన పట్టణ అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఎస్సీల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మరో 20 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లుగా మంత్రి చెప్పారు. రెండు కోట్ల రూపాయలలో తాగునీటికి డ్రైనేజీకి రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులను ప్రజల్లోకి వెళ్లాలని కోరారని తిరగండి వినండి చూడండి అనే సందేశంతో తాము ప్రజలలోకి వెళ్తున్నామన్నారు. తొలుత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు.ఎపుడో నిర్మించిన మంచినీటి పథకాలు సిధిలావస్థకు చేరాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మాజీ బి సి కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ పట్టణంలో బోధకాలు వ్యాధిని పూర్తిగా నిర్మించాలి అంటే డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడాలని అన్నారు. అధికారంలోకి రాగానే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.4 వేలు లు రూ 6 వేలు లు, రూ.15 వేలు లకు పెంచి పేదలకు ఆర్థిక భరోసాను కూటమి ప్రభుత్వం కల్పించింది. కూటమి ప్రభుత్వం ఏడాదికి 3 సీలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేదల కడుపు నింపుతున్నాము తల్లికి వందనం కింద అర్హులైన ప్రతి బిడ్డకు రూ.15 వేలు లు ఆర్థిక సహాయాన్ని పాఠశాలలు తెరిచిన రోజే తల్లుల ఖాతాల్లో వేస్తున్నామనీ ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదలను ఆదుకున్న మంచి ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని శాసన సభ్యులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పెడన నియోజవర్గ పరిశీలకులు గొట్టిముక్కల రఘురామరాజు రాష్ట్ర బిసి ఫైనాన్స్ మాజీ చైర్మన్ బొడ్డు వేణు గోపాలరావు మాజీ మున్సిపల్ చైర్మన్ హన్ను టీడీపీ పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య నాయకులు యర్ర రాజా పూలబాబు వాహబ్ ఖాన్ కమ్మగంటి వెంకటేశ్వరావు గుల్లంకి మాధవ యక్కల బసవ జనసేన కౌన్సిలర్ మట్టా శివ పావని మల్లీశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు డీసీ చైర్మన్లు బొర్రా కాశీ పోతన స్వామి నాయుడు జడ్పీటీసీ అర్జా నగేష్ టీడీపీ మండల అధ్యక్షుడు సలపాటి ప్రసాద్ ప్రధానకార్యదర్శి శీరం ప్రసాద్ పోలవరం మాజీ సర్పంచ్ కారుపర్తి శ్రీనివాస్ నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం కోసం కాళ్లరిగేలా తిరగాలా...?

**-సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి**





**కిర్లంపూడి,జూలై 22 (వార్తాప్రభ) :** అర్హత ఉన్నా మాకు తల్లికి వందనం రాకపోవడంతో జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామపంచాయతీ ఆఫీస్ ల వద్దకు, ఎలక్ట్రికల్ అధికారుల వద్దకు,రెవెన్యూ అధికారుల వద్దకు ఎన్నిసార్లు తిరిగినా మాకు న్యాయం జరగటం లేదని తల్లికి వందనం లబ్ధిపొందని కొందరు బాధితులు సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్రను ఆశ్రయించారు. బాధితులతో కలిసి జగ్గంపేట తహశీల్దారు రమేష్, ఎలక్ట్రికల్ ఏఈ మాధురిని కలిసి తల్లికి వందనం సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూర్యచంద్ర కోరారు.ఈ సందర్భంగా పాటంశెట్టి సూర్యచంద్ర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ ఎన్నికల హామీలో భాగంగా తల్లికి వందనం ద్వారా బడికి వెళ్లే ప్రతి విద్యార్థికి 13 వేలు తల్లుల ఖాతాలో వేయడం అభినందనీయమని ఎంతోమంది తల్లులు ఆనందంతో ఉన్నారని కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అర్హత ఉండి తల్లికి వందనం లబ్ధి పొందని అక్క,చెల్లెమ్మలు ప్రతి గ్రామంలోనూ సుమారు 10 నుండి 20 మంది ప్రతిరోజు ఆఫీసుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతూ ఆవేదనతో ఆందోళన పడుతున్నారని,సమస్యల పరిష్కారం కోసం తల్లికి వందనం పెండింగ్ లిస్టులతో నాలుగు మండలాల్లో ఉన్న విద్యుత్,రెవెన్యూ అధికారులతో శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హత ఉన్న మహిళలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా తక్షణం సమస్యలు పరిష్కరించే విధంగా తగిన ఆదేశాలు ఇవ్వడంతో పాటు, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి డబ్బులు పడే వరకు ప్రతి వారం తల్లికి వందనం ప్రగతిపై సంబంధిత అధికారులతో రివ్యూ చేయడం ద్వారా నూరు శాతం జగ్గంపేట నియోజకవర్గంలో తల్లికి వందనం కార్యక్రమం విజయవంతం అవుతుందని పాటంశెట్టి సూర్యచంద్ర విజ్ఞప్తి చేశారు.

# పేద వర్గాలకు అండగా నిలుద్దాం..

**-ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ తో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ**







**ఒంగోలు, జూలై 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పి 4" పథకం కింద అన్నార్తులు, అర్హులైనటు వంటి వారికి ఆసరా అందిద్దామని ప్రకాశం జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ కోరారు. ఒంగోలు కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రకాశం జిల్లాలోని ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్స్ అందరూ పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవగా భావించి ప్రతి ఒక్కరూ పేదవారికి వారి వారి అవసరాల రీత్యా గమనించి మాట సాయం చేయడంతో పాటు, చేతనైనంత ఆర్థిక సహకారాన్ని అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. జిల్లాలోని పెట్రోల్ బంకులో ఓనర్లు, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు ఇంకా అనేక మైనటువంటి వ్యాపార వర్గాల వారందరి సహకారం తీసుకొని వీలునంత వరకు అధిక శాతం మంది ఇప్పటికే వారి వారి స్థాయిలో అందిస్తున్నటువంటి సేవా కార్యక్రమాలకు తోడు మీ దగ్గర పని చేస్తున్నటువంటి వారికి లేదా మీ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి వారి అవసరాలకు తగిన విధంగా వారిని దత్తత తీసుకొని సేవలు అందించాలని ఆయన కోరారు. సచివాలయం నుండి మీ వద్దకు అధికారులు విచ్చేసి మీరు చేస్తున్నటువంటి సేవను రిజిస్టర్ చేస్తారని వారికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్క గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ ను పేరుపేరునా మీరు బి 4 స్కీంకు స్పందించి పేదలకు అండగా నిలవాలని మనవి చేస్తూ జిల్లా నలుమూలలా ఉన్నటు వంటి అందరు అధికారులు కూడా తమ తమ పరిధిలో దత్త తీసుకొని పేద వారి అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. తాను కూడా పదిమందిని దత్తత తీసుకున్న అన్నారు. వివిధ వ్యాపార వర్గాల వారు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం తోటి అమలు పరచాలనుకున్నటు వంటి ఈ పి4 పథకాన్ని విజయవంతం చేసి ప్రభుత్వం చే ప్రశంసా పత్రాన్ని అందుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలువురు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ గ్యాస్, హెచ్పి గ్యాస్ ప్రతినిధులు మరియు రెవెన్యూ అధికారులతో పాటు రాష్ట్ర ఎల్పిజి డీలర్స్ అసోసియేషన్ నాయకులు కుమార్,నాగేశ్వరరావు, కోర్ కమిటీ సభ్యులు పి ఎల్ పి యాదవ్ లు పాల్గొని జాయింట్ కలెక్టర్ కి వివిధ అంశాలను వివరించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ రోహిత్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పెద్దాపురం వ్యభిచార గృహ నిర్వాహకురాలుని అరెస్టు చేయాలి

**-జిల్లా ఎస్పీని కోరిన ఐద్వా, మహిళా సంఘాల ఐక్య వేదిక**



**కాకినాడ,జూలై 22 (వార్తాప్రభ) :** పెద్దాపురంలో వ్యభిచార గృహం నిర్వహిస్తూ, బాలికలను, మహిళలను ట్రాప్ చేసి ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి వారిని బలవంతంగా వ్యభిచారంలోకి దింపుతున్న భారతిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి జిల్లా ఎస్పీని కలిసి కోరారు. మంగళవారం మహిళా సంఘాల ఐక్య వేదిక సభ్యులు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో వచ్చిన కథనాలను ఎస్పి దృష్టికి తీసుకువెళ్లారు.వీటిపై ఎస్పి స్పందించి విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని, బాధితురాలకు నష్ట పరిహారం, పునరావాసంపై జిల్లా కలెక్టరుకు వ్రాస్తామని హామీ ఇచ్చారు.భారతి తనను నిర్భందించి,తన బిడ్డను కిడ్నాప్ చేసి తనతో బలవంతంగా వ్యభిచారం చేయించిదని కంప్లైంట్ ఇచ్చిన బాధిత మహిళ పిర్యాదుపై తక్షణమే కేసు కట్టి భారతిని అరెస్ట్ చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్. రమణి, డిమాండు చేసారు. వ్యభిచార గృహ నిర్వాహకురాలు భారతికి సహకరించిన పోలీసులను వెంటనే విధుల నుండి తొలగించాలని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బాధితురాలికి తగిన రక్షణ కల్పించాలని ఐక్యవేదిక నాయకులు కోరారు.బాధిత మహిళకు పునరావాసం కల్పించాలని కోరారు. ఐక్య వేదిక నాయకులు మంగా దేవి,వెంకటలక్ష్మి, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి .భూలక్ష్మి ఎస్పిని కలిసిన వారిలో ఉన్నారు.

# ధృతి కృష్ణ రైతు ఉత్పత్తిదారులు తృతీయ వార్షికోత్సవ సంబరాలు



**విస్సన్నపేట,జూలై 22 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొండ పర్వ గ్రామపంచాయతీ పరిధిలోని ధృతి కృష్ణ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ తృతీయ వార్షికోత్సవ సంబరాలు కార్యక్రమ సంబరాలలో భాగంగా రెడ్డిగూడెం మండల రైతులను కలిసినట్లు నిర్వాహకులు తెలిపారు. సి ఎస్ ఎ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ హాజరైన వందమంది రైతులను ఉద్దేశించి జీవన ఎరువుల ఆవశ్యకత సేంద్రీయ వ్యవసాయం యొక్క ప్రాధాన్యత గురించి ఆయన వివరించారు. కృష్ణ సుధా అకాడమీ సభ్యులు సేంద్రీయ వ్యవసాయం జీవన ఎరువుల ఉపయోగం భూసార పరీక్ష ఆవశ్యకత తదితరాల గురించి తెలియజేశారు. ఎఫ్ పి ఓ ఆధారిత రైతులకు తక్కువ ధరలకు భూసార పరీక్షలు చేయటం పెరుగుతోందని ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని చెప్పారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా కృష్ణ సుధా అకాడమీ తయారుచేసిన జీవన వనరులు లిక్విడ్ ను అందజేశారు.

# నూజివీడులో కుక్కల బెడద

**● ఒక్కరోజే 10 మందిని కరిచిన శునకాలు**





**నూజివీడు,జూలై 22 (వార్తాప్రభ) :** నూజివీడులో కుక్కల బెడద ఎక్కువయ్యింది. పట్టణంలో ఎక్కడ చూసినా కుక్కలు గుంపులుగా తిరుగుతూ, రహదారి వెంబడి వెళ్ళే వారిపై పడి విచక్షణారహితంగా కలుస్తున్నాయి. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లి వచ్చాయి విద్యార్థులు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇళ్ల బయట ఆడుకుంటున్న చిన్నారులపై శునకాలు ఎగబడి కరుస్తున్నాయి. ఆదివారం ఒక్కరోజే వివిధ ప్రాంతాల్లో కుక్కల బారిన పడి పదిమందికి గాయాలయ్యాయి. వీరిలో చిన్నారులు ఏడుగురు కాగా ముగ్గురు పెద్దవాళ్లు ఉన్నారు. నూజివీడు మున్సిపాలిటీలో రోజురోజుకు కుక్కల బెడద తీవ్రంగా పెరిగిపోవడంతో పట్టణంలోని పలు ప్రాంతాలు ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ వేసి పంపిస్తున్నప్పటికీ, రోజురోజుకు కుక్కలు కరిచిన వారి సంఖ్య పెరిగిపోవడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో పటం ప్రజలకు ఉన్నారు. కుక్కల బెడద నివారించడానికి మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది అరా కొరా చర్యలు తీసుకోవడంతో కుక్కలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. శునకాల బారి నుండి తమను కాపాడాలని పట్టణ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టణంలో సంచరిస్తున్న కుక్కల నివారణకు చర్యలు తీసుకుని, ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# ఆశా వర్కర్లకి సంబంధంలేని పనులు చేయించరాదు

**● ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కమల డిమాండ్..**




**పెనుగంచిప్రోలు, జూలై 22 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు ఆశ వర్కర్ల మహాసభ పెనుగంచిప్రోలు మున్నేటి ఒడ్డున వున్న హరి గార్డెన్ లో టి.సత్యవతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. ఈ సభకు ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. కమల హాజరైనారు. ఈ సందర్భంగా కమలా మాట్లాడుతూ ఆశా వర్కర్లకి సంబంధంలేని పనులు చేయించి రాదని, అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి, జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, నేటికీ అవి ఆశలతో చేయిస్తూనే ఉన్నారని ఆమె ఆరోపించారు. ఆశ వర్కర్లతో వ్యాక్సిన్ క్యారీయర్ల మోహించడం, వెల్నెస్ సెంటర్లు సచివాలయాలు తుడిపించడం, సాయంత్రం ఐదు గంటల వరకు కూర్చోబెట్టడం, ఎన్ సి డి సి డి ఆన్ లైన్ సర్వే చేయించడం, ఆబా ఐడీలు ఇమినైజేషన్ పేర్లు రిజిస్ట్రేషన్లు ఆశలతో చేయించడం సరైనది కాదన్నారు.జిల్లా అధికారులు జోక్యం చేసుకొని వెంటనే అవి ఆపించాలని ఆమె అన్నారు. ఆశ వర్కర్లకు ప్రభుత్వమే రికార్డులు ఇవ్వాల్సి ఉండగా, ప్రభుత్వం రికార్డులు ఇవ్వకుండా, కొత్త రికార్డులు పెట్టుకుని, రాయాల్సిందేనని అధికారులు ఒత్తిడి చేయడం సరైనది కాదన్నారు. ఆశ వర్కర్లకు నాణ్యమైన ఫోన్ల సిమ్ములు ఇవ్వకపోవడంతో వాళ్ల సొంత డబ్బులు పెట్టి ఫోన్లు కొనుక్కొని సొంత డబ్బులతో నెట్ బ్యాలెన్స్ వేయించుకుని ప్రజలకు సర్వీస్ అందిస్తున్నారని, నాణ్యమైన ఫోన్లు సిమ్ లు ఇవ్వాలని ఆమె కోరారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం వయా పరిమితి పెంపు, వేతనాలు పెంపు, ఒప్పంద హామీల జీ ఓ లు విడుదల కోసం పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.మహాసభ అనంతరం 13 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా యు, రాహేలు, కార్యదర్శిగా ఎం, జ్యోతి, ఉ పద క్షురాలుగా టీ సత్యవతి, జాయింట్ సెక్రటరీ గాపి సుజాత ,కోశాధికారిగా ఎం. సావిత్రి లతోపాటు పి. శిరీష, పి వెంకాయమ్మ, ఎన్ జాన్ మేరీ, మస్తానమ్మ, అనూష, బుజ్జి, నిర్మల తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ధారా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత!!

● 6వేల రూపాయలకు పెన్షన్లు పెంచుతూ జీవో రిలీజ్ చేయాలి ● దివ్యాంగుల సమస్యలను విస్మరించడం సిగ్గుచేటు ● బిజెపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 22 (వార్తాప్రభ ప్రతినిధి)**దివ్యాంగులను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని బిజెపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం జిల్లా దివ్యాంగుల సంక్షేమ అధికారికి దివ్యాంగుల సమస్యలను విన్నవిస్తూ విజ్ఞప్తిపత్రం అందజేశామని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేర కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులందరికీ 6వేల రూపాయలకు పెన్షన్లు పెంచుతూ జీవో రిలీజ్ చేయాలి అని విజ్ఞప్తి పత్రంలో డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం విస్మరించడం సిగ్గుచేటు అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ఎన్నో ఒడిదుడుకులకు గురి అవుతున్న దివ్యాంగుల పట్ల పూర్తి బాధ్యత చూపిస్తూ వీలైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. విజ్ఞప్తి పత్రం ఇచ్చిన వారిలో రాజం మహంత కృష్ణ, గుడ్ల సతీష్ ఉన్నారు.

# వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

***దశలవారీగా డ్రైనేజీ లీకేజీ పనులు పూర్తి చేస్తాం. తన దృష్టికి వచ్చిన కలుషిత నీటి సమస్యను తక్షణమే పరిష్కరించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్***



**శేరిలింగంపల్లి,జులై 22 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్ లోని స్థానికవాసులు కలుషిత నీటి సమస్యపై కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా తక్షణమే శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టి కలుషిత త్రాగునీటి సమస్యను పరిష్కరించారు.అనంతరం నెహ్రూనగర్,ప్రశాంతినగర్ కాలనీవాసులు డ్రైనేజీ లీకేజీతో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు.డ్రైనేజీలో చెత్త పేరుకుపోవడంతో బస్తీల్లో లీకేజీ సమస్య అధికమవుతున్నదన్నారు.దశలవారీగా మురుగునీటి లీకేజీ సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.దీన్ని అధిగమించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కలుషిత నీటి సమస్యలు అధికమవుతున్న నేపథ్యంలో శిథిలమైన మంచినీటి,డ్రైనేజీ పైపులైన్‌లను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన కొత్త పైపులైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. డ్రైనేజీ సమస్య తీరిన వెంటనే మిగిలిన సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు.అనంతరం రోడ్డుకు అడ్డుగా ఉన్న విధ్యుత్ స్థంబాలను తొలగించమని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు వెడల్పు కొరకు అడ్డుగా ఉన్న అరుగులను,ర్యాంపులను తొలగించాలని రోడ్డు వెడల్పు కొరకు స్థానికవాసులు సహకరించాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం డబ్ల్యూ ఎస్%ఎ%ఎస్ బి డిఈ నరేందర్ రెడ్డి,వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,శ్రీకాంత్ దేవులపల్లి,నర్సింహా రెడ్డి, ప్రభాకర్,మహేందర్ సింగ్,రేణు, దస్తగిరి,స్వామి,మహేష్, ప్రభాకర్,మల్లేష్,విజయ్, శ్రీశైలం,కుమార్,అశోక్,వంశీ, సాయి,చంటి మహిళలు స్వర్ణ, కాంత కుమారి,ప్రసన్న,పుష్ప, రాజమణి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి కృపతో మార్కెట్ వ్యాపారులు ప్రజలు సంతోషంగా ఉండాలి

**కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, పుష్ప నగేష్ ల ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,జులై 22 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ లో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల వేడుకల్లో ఆర్.సీ పురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేష్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్యాండ్‌మేళాలు,కళాకారుల విన్యాసాలు,పోతరాజుల నృత్యాలతో బోనాల వేడుక కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ ఎల్లమ్మ తల్లి కృప ఎల్లప్పుడూ మార్కెట్ వ్యాపారులపై,ప్రజలపై ఉండాలని కోరుకుంటూ ప్రతి ఇంట్లో ఆరోగ్యం,ఆనందం,ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్,వైస్ ప్రెసిడెంట్ ఖాజా పాషా,మొయిజ్,డి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,శ్యామల రాజు, లాల,రామ్ చందర్,అస్లాం, అజీమ్ మార్కెట్ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి.

● పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ , ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి
● నూతన జాతీయ విద్య విధానాన్ని- 2020 రద్దు చేయాలి. ● ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ



**సుజాతనగర్ : జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును జయప్రదం చెయ్యాలని మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న ఇంతవరకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను విడుదల చేయలేదని దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు యజమాన్యాలు విద్యార్థులను తీవ్రస్థాయిలో గురి చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బకాయిలను (బిల్లులను) విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, రాష్ట్రంలో గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు లేక అద్దె భవనాల్లో పాఠశాల నడిపించడం వలన విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల పాఠశాల కు స్వంత భవనాలు వెంటనే నిర్మించాలని మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యా రంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సాయి తేజ,రామ్ చరణ్ తేజ ,సాయి దినేష్, పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**: కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**






**భద్రాద్రి కొత్తగూడెం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** కొత్తగూడెం, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ నందు ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ స్టాల్సును వారు తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలించి మహిళలను అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ముందుగా జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అందిస్తున్న ప్రోత్సాహకాల గురించిన ప్రగతి నివేదికలను సభకు వివరించారు. అనంతరం కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. దీనిలో భాగంగా మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళల సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పలు మహిళా అభ్యున్నతి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. గత పది సంవత్సరాల్లో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు పంపిణీ జరగలేదని, ప్రస్తుతం కొత్త రేషన్ కార్డులతో పాటు రేషన్ కార్డుల సవరణలు మరియు చేరికలు కూడా చేపట్టారన్నారు. ఈనెల 25 నుంచి 10 వ తారీకు వరకు ప్రతి మండల కేంద్రంలో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తుగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని, తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవడంతో పాటు కుటుంబాలు అభివృద్ధి, సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మరియు పాల్వంచ మండలాల్లో మొత్తం 2984 మహిళా సంఘాల లో 29,801 సంఘ సభ్యులు ఉండగా,బ్యాంకు లింకేజ్: ద్వారా 157 స్వయం సహాయక సంఘాలకు 18 కోట్ల 27 లక్షలు.వడ్డీ లేని రుణాలు :2100 స్వయం సహాయ సంఘాలకు రెండు కోట్ల 36 లక్షలు. లోన్ బీమా: ఈ పథకం ద్వారా 7 కి 5,90, 448 రూపాయలు.ప్రమాద భీమ: ఈ పథకం క్రింద -01 కి 10,00,000 రూపాయలు.మహాలక్ష్మి పథకం: ద్వారా పాల్వంచ మండలంలో ఒక బస్సుకు 69,468 రూపాయల చెక్కులను శాసనసభ్యుని చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, డీఎస్ఓ రుక్మిణి, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, తాసిల్దార్ లు కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ చుంచుపల్లి లక్ష్మీదేవిపల్లి, మహిళా సంఘాలు సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫ్యూచర్ కేటీఆర్!!

● ప్రజాసేవకై జన్మించిన కారణజన్ములు ● "గిఫ్ట్ ఏ స్మైల్" ద్వారా వేలాది మందికి చేయూత ● విశ్వం హాల్ ఇక తెలంగాణ కమ్యూనిటీ భవన్ ● రామగుండం ప్రజల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం ● పోరాటం చేస్తాం... కేసులకు భయపడం ● మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూలై 22 (వార్తాప్రభ ప్రతినిధి)**తెలంగాణ ఫ్యూచర్ కేటీఆర్ అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేటీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టబోతున్న "గిఫ్ట్ ఏ స్మైల్" సేవా కార్యక్రమాలను వివరించారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని విశ్వం కమ్యూనిటీ హాలును తెలంగాణ కమ్యూనిటీ భవన్ గా మారుస్తూ ఉచితంగా ప్రజలందరికీ అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అవకాశాన్ని కల్పిస్తూ రామగుండం నియోజకవర్గం ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చందర్ మాట్లాడుతూ...... ప్రజాసేవకై జన్మించిన కారణజన్ములు కల్వకుంట్ల తారక రామారావు అని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల పాలనలో సువర్ణ అధ్యాయాన్ని లిఖించిన కేటీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం, అన్నదానం చేయడం మొక్కలు నాటడం, ఆర్థిక సహాయం, మందులు ఇతరత్రా సహాయ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుడిగా రామగుండం పోరాట గడ్డపై నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్రాన్ని సాధించిన తర్వాత ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, ప్రజా వసతులను కల్పించామని అన్నారు. రామగుండం ప్రజల కోసం ఏ త్యాగానికైనా సిద్ధం అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పోరాటం చేస్తాం... కేసులకు భయపడం అని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, బొడ్డు రవీందర్, కృష్ణవేణి, కవిత, వేణు, కోడి రామకృష్ణ, మెతుకు దేవరాజ్, దొమ్మేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**శాసనసభ్యులు అరికపుడి గాంధీ ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,జులై 22 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజ కవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గ్రామం లో బోనాల ఉత్సవాలలో భాగంగా సోమవారం నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని,అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని,పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు .శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారు అని,పీఏసీ చైర్మన్ గాంధీ తెలిపారు.తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని పీఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు.బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని,బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేల అన్ని ఏర్పాట్లను చేశామని, బోనాల పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## 24న పద్మశ్రీ" మందకృష్ణ మాదిగ రాకను జయప్రదం చేయండి

**కొత్తగూడెం క్లబ్ లో వికలాంగుల ,వృద్ధులు, వితంతువులు ఆసరా పెన్షన్ దారుల సభ**
**పెన్షన్ దారులు అందరూ అత్యధికంగా తరలిరావాలి**
**వీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి దామెర్ల సర్వేశ్వరరావు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వృద్ధులు వితంతువులు పెన్షన్ పెంపుకై 24 /07 /2025న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ కొత్తగూడెం వస్తున్న సందర్భంగా, పెన్షన్ పెంపుకై ఎదురు చూస్తున్న అన్ని వర్గాల వారు కొత్తగూడెం క్లబ్ కు తరలిరావాలని వీ హెచ్ పి ఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి దామెర్ల సర్వేశ్వరరావు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల సమస్యల కోసం ఎంతో కాలంగా కృష్ణన్న ఎనలేని ఉద్యమాలు కొనసాగిస్తున్నారని, ఆయన పోరాట ఫలితంగానే నేడు వికలాంగులకు అన్ని వర్గాల ప్రజలకు ఆసరా అందుతుందని, అన్ని ఆసరా పెన్షన్లు పెంచుతామని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకోవాలని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీని సాధించుకోవాలంటే కృష్ణన్న తలపెట్టిన ఉద్యమానికి ఆసరాదారులందరూ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు

## మాదకద్రవ్యాలు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**తొర్రూర్ ఎస్ఐ జి ఉపేందర్ షీ టీం ఎస్ఐ సునంద**



**తొర్రూర్ జూలై 22 (వార్తా ప్రభ)** జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల తొర్రూర్ లో జాగృతి పోలీస్ కళాబృందం, భరోసా సెంటర్, షీ టీమ్స్ స్థానిక పోలీస్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు హ్యూమన్ ట్రాఫికింగ్, గంజాయి లాంటి మత్తు పదార్థాల వినియోగం, సైబర్ క్రైమ్స్,భరోసా తదితరుములపై పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు జై లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో స్థానిక ఎస్సై జి ఉపేందర్ మహబూబాబాద్ జిల్లా షీ టీమ్స్ ఎస్సై సునంద , ఎస్సై ఆనందం, సుప్రజ, పార్వతి, జోష్ణ, అలాగే జాగృతి పోలీస్ కళాబృందం సభ్యులు వి సతీష్ కుమార్, ఎం తిరుపతి, పృథ్వీరాజ్, మాట్లాడుతూ విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ కు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అపరిచితులతో జాగ్రత్తగా మెలగాలని, విద్యార్థులు గుడు టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని, టీ సేఫ్ ఆప్ గురించి తెలుసుకోవాలని, తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం వీరస్వామి, స్టాఫ్ సెక్రటరీ బ్రహ్మానందరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనం ఆర్.డి.ఓ గా బాధ్యతలు



**అదిలాబాద్ జూలై 22 (వార్తా ప్రభ)** బాధ్యతలు స్వీకరించిన స్రవంతి ని సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి శాలువాతో సత్కరించి గణేశుని ప్రతిమ గల జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు, మంగళవారం రోజు ఆర్డిఓ ఛాంబర్ లో జరిగిన ఈ కార్యక్రమం నందు ఉత్సవ సమితి అధ్యక్షులు బండారి వామన్,ఉపాధ్యక్షులు రేనీ గుంట రవీందర్,మహిళా విభాగం అధ్యక్షురాలు శశికళ,సభ్యులు సామల పల్లి నర్సింలు,సంతోష్ అగర్వాల్,కందుల రవీందర్, స్వామి,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల సంఖ్య పెంచండి

**ఎంపీవో ను కోరిన బుగ్గారం గ్రామస్తులు**
**జడ్పీ సీఈవో, జిల్లా కలెక్టర్ లకు ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి**

**జగిత్యాల/బుగ్గారం, జూలై 22 (వార్తా ప్రభ):** జిల్లా లోని బుగ్గారం గ్రామ పంచాయతీ లో పెరిగిన ఓటర్ల ప్రతిపాదికన వార్డుల సంఖ్య పెంచాలని మంగళ వారం బుగ్గారం గ్రామస్తులు స్థానిక ఎంపీవో, ఇంచార్జీ ఎంపిడివో అఫ్జల్ మియా ను కోరారు. మాజీ సర్పంచ్ సుద్దాల శరత్ చందర్ ఆధ్వర్యంలో ఎంపివో అఫ్జల్ మియా కు వినతి పత్రం అందజేశారు.

# ఎడిటోరియల్

## రాజ్యసభకు జనసేన...పవన్ కొత్త వ్యూహం ?

జనసేన పార్టీకి 2024 ఎన్నికలు ఎంతో కలసి వచ్చాయి. పోటీ చేసిన మొత్తం 21 అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడంతో రికార్డుని బద్దలు కొట్టింది అంతే కాదు పోటీ చేసిన రెండు లోక్ సభ సీట్లను గాజు గ్లాస్ పార్టీ దక్కించుకుంది. ఇక ఇదే ఊపుతో శాసనమండలిలో ఇద్దరు ఎమ్మెల్సీలను పంపించగలిగింది. ఇలా దేశంలో ఉన్న నాలుగు చట్ట సభలలో మూడింట జనసేన ప్రాతినిధ్యాన్ని సుస్థిరం చేసుకుంది. ఇక మిగిలింది అత్యున్నత పెద్దల సభ రాజ్యసభ. అక్కడ జనసేన తొలి ఎంట్రీకి రంగం అయితే సిద్ధం అవుతోంది.నిజానికి గత ఏడాదిగా నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అయ్యాయి కానీ వాటిని టీడీపీ బీజేపీ చెరి రెండూ పంచుకున్నాయి. ఇక 2026లో మరో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతున్నాయి. ఇందులో తప్పకుండా తమకు ఒక సీటు కోసం జనసేన పట్టుబట్టనుంది అని అంటున్నారు. ఈసారి కచ్చితంగా రాజ్యసభలో జనసేన అడుగు పెట్టాల్సిందే అన్నది పవన్ ఆలోచనగా ఉందని అంటున్నారు.ఇక 2026లో చూతే కనుక వైసీపీకి చెందిన ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వానీ, టీడీపీ నుంచి సానా సతీష్ బాబు పదవీ విరమణ చేస్తున్నారు. ఈ నాలుగు సీట్లను కూటమిలోని మూడు పార్టీలు పంచుకోనున్నాయి. బీజేపీ ఒక సీటు కోరిందని ఇప్పటికే వార్తలు వచ్చాయి. ఇక తెలుగుదేశం రెండు తీసుకుంటే ఒకటి జనసేనకు దక్కుతుంది.అయితే జనసేనకు రాజ్యసభ సీటు కోటాలో పవన్ కి ఎంతో సన్నిహితుడైన పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్ ఉంటారని ప్రచారం సాగుతూ వస్తోంది. అయితే లింగమనేని టీడీపీకి కూడా అత్యంత సన్నిహితుడు. ఆయనను జనసేన కోటాలో పంపిస్తే వేరే సంకేతాలు వస్తాయని పవన్ ఆలోచిస్తున్నారు అని ప్రచారం సాగుతోంది.అందుకే లింగమనేనికి టీడీపీ తరపున పంపించాలని కోరనున్నట్లుగా చెబుతున్నారు. ఇక తమ కోటాకు వచ్చే సీటుని జనసేనకు తొలి నుంచి పనిచేసే నేతకు గోదావరి జిల్లాలకు చెందిన బలమైన సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని పవన్ ఆలోచనలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు.ఆ విధంగా చేస్తే కనుక జనసేన క్యాడర్ కి నైతిక స్థైర్యం వస్తుందని పార్టీ పట్ల మరింత గురి కుదురుతుందని అంటున్నారు. పనిచేసిన వారికి తప్పక గుర్తింపు దక్కుతుంది అన్న సందేశాన్ని ఇవ్వాలని పవన్ భావిస్తున్నారు అని అంటున్నారు. ఇక లింగమనేని జనసేన క్యాండిడేట్ అని ప్రచారంలో ఉంటే ఇపుడు ఈ కీలక మార్పు ఎందుకు అన్న చర్చ కూడా ఉంది.అయితే ఇందులో మరో వ్యూహం సైతం ఉందని అంటున్నారు. ఎమ్మెల్సీగా ఉన్న నాగబాబుని రాజ్యసభకు ఎంపిక చేసి ఆయన వద్ద ఉన్న ఎమ్మెల్సీ సీటుని గోదావరి జిల్లాలకు చెందిన ఒక బలమైన నాయకుడికి ఇవ్వాలని కూడా ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. మొత్తానికి జనసేన తొలి రాజ్యసభ సభ్యుడిగా పునాది నుంచి ఆ పార్టీలో ఉన్న వారే ఎంట్రీ ఇస్తారని అంటున్నారు.అందులో నాగబాబుకు అత్యధిక అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. మొత్తం మీద పవన్ రాజ్యసభ సీటు విషయంలో సీరియస్ గానే ఉన్నారని చెబుతున్నారు. ఇక దీని మీద కూటమి పెద్దలు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారో బీజేపీ వైఖరి ఏమిటి అన్నది చూడాల్సి ఉంది అని అంటున్నారు.

## కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణల తొలగింపుకై ప్రత్యేక కార్యాచరణ..

### - జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ



**విజయవాడ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాల్వలు, చెరువుల వెంబడి ఆక్రమణలను గుర్తించి, తొలగించేందుకు కార్యాచరణ రూపొందించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం జాయింట్ కలెక్టర్, జిల్లా వాచ్‌డాగ్ కమిటీ కన్వీనర్ ఎస్.ఇలక్కియ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జీవోఎంఎస్ నెం.386లో నిర్దేశించిన విధంగా నీటి వనరులు, చెరువుల బెడ్‌లను ఆక్రమణల నుంచి రక్షించేందుకు జిల్లాస్థాయి వాచ్‌డాగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిటీ జిల్లాలోని నీటి వనరులు, ట్యాంక్ బెడ్‌లను గుర్తించి వాటి స్థితిని ప్రతి నెల సమీక్షించి, ప్రభుత్వానికి త్రైమాసిక నివేదిక సమర్పించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని కాల్వలు, చెరువులు వెంబడి ఆక్రమణల ద్వారా ఏర్పాటుచేసుకున్న శాశ్వత/తాత్కాలిక నిర్మాణాలను గుర్తించి, జాబితా రూపొందించాలని ఆదేశించారు. ప్రతినెలా నిర్ణీత సమయంలో కమిటీ సమావేశమై ఆక్రమణలను గుర్తించడంతో పాటు తొలగించేందుకు కార్యాచరణ చేపట్టాల్సిందిగా తాజా సమావేశంలో నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గౌరవ హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి తీసుకోవాల్సిన చర్యలపైనా కమిటీ చర్చించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు. సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం.ఆర్ మొహిద్దీన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాస్, విజయవాడ నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ సంధ్య రత్నకుమార్, కమిటీ సభ్యులు ఉన్నారు.

## సుభాషిత రత్నాలు




పాపాయి నవ్వుల రీతిలో
పండు వెన్నెలలా జగతిలో
రవిచంద్రుల బోలి అందరూ
వెలిగిపోవాలోయ్ బ్రతుకులో
అమ్మానాన్నల సేవలో
వారి విలువైన ప్రేమలో
బహు ఆశీర్వాదాలతో
వర్ధిల్లాలోయ్ లోకంలో
అపజయాలెన్ని ఎదురైనా
సునామీలై ఏతెంచినా
కించిత్ అధైర్యపడరాదు
పట్టుదల సడలనీయరాదు
మనోనిబ్బరం ఆయుధంగా
సానుకూల దృక్పథం శ్వాసగా
ఉండాలోయి నిరంతరము
బ్రతుకున దేదీప్యమానంగా

**గద్వాల సోమన్న,**
9966414580

## పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చేతులు మీదుగా టి బి ముక్తి భారత్ అభియాన్ గోడ పత్రిక విడుదల



**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టి బి నియంత్రణ చర్యలు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట షేక్ రాజా సాహెబ్ (ప్రసూతి)మినీ జనరల్ ఆసుపత్రిలోని టి బి నియంత్రణ విభాగం సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 51 వ డివిజన్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన నిమిత్తం విచ్చేసిన పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి టిబి ముక్తి భారత్ అభియాన్ గోడపత్రికను విడుదల చేయటం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...టి బి నియంత్రణ సిబ్బంది చేస్తున్న కృషి కి స్థానికులు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 51 వ డివిజన్ కార్పొరేటర్ మరుపిల్ల రాజేష్ , 53 వ డివిజన్ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీ రావు ,విజయవాడ పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా నాయకురాలు సుకాసి సరిత , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీ రామ్, పోలీసు హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కే నాగుల్ మీరా, స్థానిక టిబి నియంత్రణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నాం

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి







**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులను కేటాయిస్తుందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) తెలిపారు.మంగళవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 61 మందికి రూ 33.98 లక్షలను 24 మందికి ఎల్. ఓ.సీ( లెటర్ ఆఫ్ క్రెడిట్ పత్రాలను) కూటమి నేతలతో కలిసి 85 మంది లబ్ధిదారులకు రూ 74 లక్షల 8 వేలను అందజేశారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన లో ఆర్థిక విధ్వంసం జరిగిందని రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వైసీపీ విధ్వంస పాలనను తిరిగి గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలని ప్రజలకు సేవ చేయడానికి ప్రజా ప్రతినిధులందరం ఐక్యంగా కలిసి పనిచేయాలన్నారు. రాజకీయాలకతీతంగా, కులమతాలకతీతంగా చిత్తశుద్ధితో పశ్చిమ ప్రజలకు సేవలందించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సుజనా మిత్ర కో ఆర్డినేటర్లను నియమించడం జరిగిందని ప్రతి ఒక్కరు వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ప్రజలందరికీ ఎన్డీఏ కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు.పశ్చిమ లోని కొండ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూ విద్య, వైద్యం మీద ప్రత్యేక దృష్టి సారించామన్నారు ఓటు వేయని చివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందాలనేది తమ అభిమతమని ఎమ్మెల్యే సుజనా తెలిపారు.. ప్రతి ఒక్కరూ డిమాండ్ చేసి పనిచేయించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ , టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత కోగంటి రామారావు , కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు ,మరుపిళ్ళ రాజేష్, అత్తలూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, మైలవరపు లావణ్య, కూటమి నేతలు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు , మైలవరపు కృష్ణ, పగడాల కృష్ణ, పీ వీ చిన్న సుబ్బయ్య, పచ్చవ మల్లికార్జున, బ్రహ్మారెడ్డి, సారేపల్లి రాధాకృష్ణ, మంగళ పురి మహేష్ ,పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, సోమేశ్వరరావు, రెడ్డిపల్లి రాజు, గంగాధర్ , పోతిన భేసు కంటేశ్వరుడు, కే శివశర్మ, ఏలూరు సాయి శరత్,సుబ్బయ్య,దాడి అప్పారావు, దీటి ప్రభుదాస్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## ప్రజారోగ్యమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో బాధితులకు ఎల్.వో.సి పత్రాలు అందజేత
- ముగ్గురు బాధితులకు రూ.6,95,000 లక్షలు విలువ గల ఎల్.వో.సి పత్రాలు పంపిణీ
- బాధితులకు ఎల్.వో.సి పత్రాలు అందజేసిన బొప్పన భవకుమార్



**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనేది ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, అందుకోసమే అనారోగ్యం బారిన పడిన వారికి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) సూచనల మేరకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం ముగ్గురు బాధితులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.6,95,000 లక్షలు విలువ గల ఎల్.వో.సి పత్రాలు అందజేశారు.తిరువూరు నియోజకవర్గం ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామానికి చెందిన మంజుల శిరీష కు రూ.4,50,000 లక్షలు, ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామానికి చెందిన బర్మావతు కవిత కు రూ.1,25,000 లక్షలు, ఎ.కొండూరు మండలం వల్లంపట్ల గ్రామానికి చెందిన రూ.1,20,00 లక్షల విలువ గల ఎల్.వో.సి పత్రాల ను బాధితులకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇక్కడ అపార్ట్మెంట్లు ఘనం..... రోడ్లు మాత్రం అధ్వాన్నం





**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బల్లెం వారి వీధి పరిసర ప్రాంతాల్లో ఉన్న అపార్టుమెంట్లు ఎంతో ఘనంగా ఉంటాయి. వాటిని చూస్తే సామాన్య ప్రజల నుండి వామ్మో ఎంత గొప్పగా ఉన్నాయో అంటూ నోళ్లు వెళ్లబెట్టాల్సిందే.....కానీ స్థానికులు మాత్రం ఏం పాపం చేశామో ఇక్కడకు వచ్చి పడ్డామని తలలు పట్టుకొనేంతగా రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి. నడవడానికి వీలులేని టంకశాల రోడ్డును తక్షణమే బాగు చెయ్యాలని స్థానిక నివాసితులు విజ్ఞప్తి చేస్తున్నారు. బల్లెం వారి వీధి సెంటర్ నుండి ప్రారంభమైన ఈ రోడ్డు కానూరు గ్రామం వరకు ఉంది. టంకశాల రోడ్డుకి ఇరువైపులా వందలాది అపార్ట్మెంట్లో ప్రజలు నివసిస్తున్నారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఈ రోడ్డుపై తరచుగా రోడ్డు ప్రమాదాలు జరగడంతో ఇప్పటికే వందల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారు. క్షణమే ఈ రోడ్డుకు మరమ్మతులు చేయకపోతే పాదచార్లు., వాహనదారులకు పెను ప్రమాదం పెంచు పొంచి ఉందని స్థానిక నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు స్థానికుల అవసరాలను గుర్తించి తక్షణమే టంకశాల రోడ్డును నూతనంగా నిర్మించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ విలేకరి నరేంద్రకుమార్‌కి పశ్చిమ నియోజకవర్గ జర్నలిస్టుల పరామర్శ





**విజయవాడ పశ్చిమ జూల్కె 22 : (వార్తా ప్రభ ప్రతినిధి)** గత 15 ఏళ్ళుగా పలు ఎలెక్ట్రానిక్ మీడియాల్లో పనిచేసి ఇటీవలే ప్రజాశక్తి దినపత్రికలో విలేకరిగా చేరిన ఎన్ నరేంద్ర కుమార్ రోడ్డు ప్రమాదంలో ఎడమ చేతికి గాయమై ఇబ్బందులు పడ్డారు. యాక్సిడెంట్‌కి గురైన సీనియర్ జర్నలిస్ట్ ఎన్.నరేంద్ర కుమార్‌ని పశ్చిమ నియోజకవర్గంలో నివాసం ఉండే పలువురు సీనియర్ జర్నలిస్టులు మంగళవారం ఉదయం పరామర్శించారు. భవానీపురంలోని ప్రియదర్శిని కాలనీలో నివాసం ఉంటున్న నరేంద్ర కుమార్‌ని ఎడిటర్ వాయిస్ దినపత్రిక ఎడిటర్ సిహెచ్.రమణారెడ్డి, ప్రజాభీష్టం దినపత్రిక ఎడిటర్ ఎంవి సుబ్బారావు, పీపుల్ వాయిస్ పత్రిక ఎడిటర్ షేక్ నాగూర్, జనజ్వాల పత్రిక బ్యూరో డి.శ్రీనివాస్, డెల్టా న్యూస్ పత్రిక ఎడిటర్ ఎస్.గంగరాజులు కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా తనకి యాక్సిడెంట్ జరిగి రెండు చేతి ఎముకలు విరిగిన విషయాన్ని అతను జర్నలిస్టుల బృందానికి వివరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల బృందం తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అభిమానంతో తన ఇంటికొచ్చి పరామర్శించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## కెబిఎన్ కళాశాల విద్యార్థుల రక్తదానం





**విజయవాడ పశ్చిమ, జులై 22:(వార్తా ప్రభ ప్రతినిధి)**కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యాన మంగళవారం నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో గాంధీనగర్ లోని రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా 15 మంది విద్యార్థులు రక్తదానం చేసారు. ఈ సందర్భంగా హిందూ హై స్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లుడుతూ అన్నిదానాల కన్నా రక్తదానం మిన్న అన్నారు. విద్యార్థుల్లో రక్తదానం పట్ల అపోహలు పోగొట్టి, ఈ దిశగా వారిలో చైతన్యం తెచ్చేందుకు నిర్ణీత వ్యవధుల్లో రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ సాంకేతికత పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా రక్తాన్నితయారుచేయటం సాధ్యం కాదన్నారు. ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రతి వ్యక్తీ తప్పనిసరిగా వ్యక్తిగతంగా శ్రద్ధ తీసుకోవాలన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులకు రెడ్ క్రాస్ సొసైటీ తరపున అభినందన పత్రాలు అందజేసారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు ఎన్.సాంబశివరావు, డి.పవన్, శాంతిబాబు, పి.గౌతమీదేవి, నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తలూరు యనమదలలో పొలం పిలుస్తుంది



**చేజర్ల జూలై 22 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని చిత్తలూరు యనమదల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించడం జరిగింది.పంట వేసిన రైతులు తప్పనిసరిగా ఈపంటలో నమోదు చేయించుకోవాలని చేజర్ల మండల వ్యవసాయ అధికారి పి.హిమబిందు తెలిపారు.అన్నదాత సుఖీభవ జాబితాలో లేని రైతులు 23.7.2025 లోపల రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని తెలిపారు.పంటలను పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## తీవ్ర వర్షాల పట్ల ప్రమాదంగా ఉండాలి

### పంచాయతీ రాజ్ మరియు ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం,జూలై 22 (వార్తా ప్రభ ప్రతినిధి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్, మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్.డబ్ల్యు.ఎస్) శాఖల అధికారులతో సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో ఈ సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఆ శాఖల పరిధిలోని పలు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. వర్షాలు తీవ్రంగా పడుతున్నందున సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న దృష్ట్యా తగు పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో మేము భాగస్వామ్యం అవుతాం

**హజ్ హౌస్, ఈద్గా నిర్మాణానికి ఖాజీ ఇనాం సర్వీస్ వక్ఫ్ భూములు**

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా ఖాజీ హాబీబుల్లా హుస్సేని. అల్తాఫ్ రజా విజ్ఞప్తి**



నమాజ్ చేయుటకు అతిపెద్ద ఈద్గా నిర్మాణం కొరకు స్థానిక ఎమ్మెల్యేలు గద్దె రామారావు, బోడె ప్రసాద్ ల విజ్ఞప్తి మేరకు తాడిగడపలో ఖాజీ మన్యం రెండు ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించామని తెలిపారు.

**అమరావతి,జూలై 22(వార్తా ప్రభ ప్రతినిధి):**ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అమరావతి రాజధాని నిర్మాణంలో మేము కూడా భాగస్వామ్యం అవుతామని, రాష్ట్ర అభివృద్ధిలో విజనరీ ముఖ్యమంత్రి తో కలిసి నడుస్తామని తెలిపారు ముస్లిం నేతలు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్,కృష్ణాజిల్లా గవర్నమెంట్ ఖాజీ సయ్యద్ హబీబుల్లా హుసేని, షా బుఖారి ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు.విజనరీ ముఖ్యమంత్రిగా పేరు ఉన్న మీరు భావితరాల కోసం అమరావతి రాజధానిగా చేసి నిరంతరం శ్రమిస్తూ 2047 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందులో తాము కూడా భాగస్వామ్యం అవుతామని రంజాన్, బక్రీద్ పండుగల ఈద్ అదేవిధంగా హజ్ హౌస్ నిర్మాణానికి నిడమనూరు 5 ఎకరాలు భూమి ఇవ్వడానికి సిద్ధమేనని ఖాజీ హబీబుల్లా హుసేని ముఖ్యమంత్రికి తెలిపారు.వక్ఫ్ ఆస్తులు ముస్లింలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం మరే కార్యక్రమం చేసిన సహకరిస్తామని తెలిపారు.అనంతరం ఖాజీ ఇనాం సర్వీస్, వక్ఫ్ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని కోరారు.తాడిగడప,నిడమనూరు, నున్న, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం జాకీర్ హుస్సేన్ కాలేజ్ భూములను కాపాడాలని వినతిపత్రం అందజేసారు.అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ అందరి ప్రభుత్వమని, ముస్లింల సంక్షేమానికి, వారి అభివృద్ధి కి మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రపంచ ప్రఖ్యాత రాజధాని అమరావతి నిర్మాణానికి భాగస్వామ్యం అయ్యేందుకు ముందుకు వచ్చిన ముస్లిం నేతలను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో ఈద్గా, హజ్ హౌస్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.

## బిజెపి జిల్లా కార్యదర్శి గా మారాసు కృష్ణమోహన్



**ఇబ్రహీంపట్నం, జూలై 22(వార్తా ప్రభ ప్రతినిధి):**భారతీయ జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి గా మారాసు కృష్ణమోహన్ నియామకం అయ్యారు.జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మైలవరం నియోజకవర్గం నుంచి జిల్లా కార్యదర్శిగా మారాసు కృష్ణమోహన్ నియమించబడ్డారు. నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపుతూ మైలవరం నియోజకవర్గానికి జిల్లాస్థాయిలో సముచిత గౌరవ దక్కిందని హర్ష వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆషాఢ మంగళవారం సందర్భంగా శ్రీ దేవి కరుమారి అమ్మన్ అమ్మవారు శ్రీ శాకంబరి దేవి రూపంలో దర్శనం

**● ప్రత్యేక పూజలు అమ్మవారి సేవలో వేలాదిమంది భక్తులు ● మంగళవారం సాముహిక ఉచిత శ్రీ దేవి కరుమారి అమ్మవారి అంబలి పూజ. ● అమ్మవారికి ప్రత్యేక అంబలి పూజలు నిర్వహణ**





**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆషాఢ మంగళవారం.. ఆపై శ్రీ దేవీ కరుమారి అమ్మన్ వారికి శాకాంబరీ దేవిగా అలంకరణ దాంతో మంగళవారం మహిళా భక్తులతో శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో భక్తులు పోటెత్తారు. కూరగాయలతో అమ్మవారి ని శాకాంబరీ దేవిగా అలంకరణ చేయగా భక్తులు పూజలు నిర్వహించారు. విజయవాడ మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి తూర్పు దిక్కునున్న శక్తి పీఠం పీఠతాధిపతులు శ్రీశ్రీశ్రీ కరుమారి (దాసు) స్వామి ఆధ్వర్యంలో మంగళవారం శాకాంబరీ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఈ వేడుకలు ప్రాధాన్యత భక్తులకు వివరించారు.బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులను సృష్టించి పరిపాలిస్తున్న పరబ్రహ్మ శ్రీ దేవి కరుమారి అమ్మ వారికి అంబలి సమర్పించి షోడశ ఉపచారములు తో పూజించడమే అంబలి పూజ అంటారు.ఈ పూజ నీ మొట్టమొదటి సారి చేసిన వారు ఋషులలో సర్వ శ్రేష్టుడు శ్రీ అగస్త్య మహా ముని వారు.ఈ మహా ముని ఒకసారి తనను పరీక్షించడానికి వచ్చిన శ్రీ దేవి కరుమారి అమ్మవారికి అంబలి సమర్పించి పూజించి తరింపచేశారు. అప్పుడు అమ్మ చాలా సంతుష్టిరాలై తన పూజ లో సమర్పించే నైవేద్యములలో అంబలి ప్రధానం గా సమర్పించాలి అని అట్లు చేయని ఏ పూజ అయినను నాకు సంపూర్ణం కాదు అని వరం ఇచ్చినది. అగస్త్య మహా ముని వారికి అందుకే అంబలి పూజ కరుమారి అమ్మవారికి అంత ప్రీతికరం కావున అందరూ వచ్చి పూజ లో పాల్గొని తరించండని పండితులు తెలిపారు.

## రేపు జాకీర్ హుస్సేన్ కళాశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం,జూలై 22(వార్తా ప్రభ ప్రతినిధి):** స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాలలో గురువారం జులై 24న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని డిగ్రీ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ మస్తాన్ వలి మరియు జాఫర్ సాదిక్ లు ఒక ప్రకటనలో తెలిపారు.మ్యాక్స్ విజన్ ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్లు చే ఈ శిబిరం నిర్వహించబడుతుందన్నారు .ఉచితంగా కంటి పరీక్షలు చేయుటకాక అవసరమైన వారికి కంటి సంబంధిత మందులు కూడా పంపిణీ చేస్తారన్నారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరం జరుగునని, కావున ఈ అవకాశాన్ని ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇతర వివరములకు 9848029150 ఫోన్ నెంబర్ ను సంప్రదించగలరు.

## బైపాస్ రోడ్డులో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి

**ఫుడ్ కోర్టును ఏర్పాటు చేయొద్దంటూ స్థానికుల వినతి**

**విజయవాడ పశ్చిమ, జులై 22: (వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక విద్యాధరపురం సితార బైపాస్ రోడ్ లో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలనుకున్న ప్రాంతాన్ని మంగళవారం విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై సుజనా చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేను కలిసి ఈ ప్రాంతంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు వలన అసాంఘిక కార్యక్రమాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బైపాస్ రోడ్డు 200 అడుగుల వెడల్పు ఉన్నందున రెండువైపులా ఓపెన్ డ్రైన్లు నిర్మాణం చేసి సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేయాలని వారు కోరారు. అలాగే ఫుడ్ కోర్టును లేబర్ కాలనీ గ్రౌండ్లో ఈశాన్యం వైపున ఉన్న ఖాళీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని స్థానికులు సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు సుజనా చౌదరి మాట్లాడుతూ బైపాస్ రోడ్డు అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకుంటామని చెప్పారు. ఈ రోడ్డును అభివృద్ధి చేయాలన్న ఆలోచన తమకు ఉందన్నారు. ఫుడ్ కోర్టును ఎక్కడ ఏర్పాటు చేయాలనేది తర్వాత ఆలోచిస్తామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు నాగుల్ మీరా, బొమ్మసాని సుబ్బారావు, స్థానిక 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, మైలవరపు కృష్ణ తదితరులు ఆ ప్రాంతానికి రావడం జరిగింది. ఫుడ్ కోర్టు వద్దంటూ ఎమ్మెల్యేకు విన్నవించిన వారిలో స్థానిక లక్ష్మీ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కటకం రామలింగేశ్వర రావు, స్థానిక విద్యాధరపురం నివాసితులు పి. మల్లేశ్వర రావు, దేవరపు సూర్యనారాయణ, పులివర్తి మాల కొండయ్య, చుంచు సురేష్, దుద్దుకూరి శ్రీను, రాంపిళ్ళ వెంకటరమణ, రైస్ వెంకటస్వామి, గాదె సుబ్బారెడ్డి, స్థానిక బాలాజీ నగర్, లక్ష్మీ నగర్, విద్యాధరపురం ప్రాంతవాసులు పలువురు పాల్గొన్నారు.



## సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందాం.

**● ప్రజా ప్రతినిధులందరం ఐక్యంగా ముందుకు వెళ్దాం ● శంకుస్థాపనల కార్యక్రమంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి**



**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటూ రాజకీయాలకతీతంగా సేవలందిస్తూ ప్రజా ప్రతినిధులందరం ఐక్యంగా కలిసి ముందుకెళ్దామని ఎమ్మెల్యే సుజనా చౌదరి పిలుపునిచ్చారు..పశ్చిమ నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో మంగళవారం కూటమినేతలతో కలిసి రూ 1 కోటి 43 లక్షల 17 వేల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు .43 వ డివిజన్ , కనకదుర్గ రెడ్డి కాలనీలో రూ 23.07 లక్షలతో చేపట్టనున్న సీ సీ రోడ్లు, కల్వర్టులు , ప్రజాశక్తి నగర్ లో రూ 32 లక్షలతో చేపట్టనున్న సీ సీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి వైసీపీ కార్పొరేటర్ భాపతి కోటిరెడ్డి,కూటమినేతలతో కలిసి శంకుస్థాపన చేశారు.50 వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో రూ సుమారు రూ 50 లక్షలతో చేపట్టనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కూటమినేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 51 డివిజన్ శ్రీనివాస్ మహల్ బ్యాక్ సైడ్ కొండ ప్రాంతంలో రూ 38.82 లక్షలతో చేపట్టనున్న సీ సీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, పడాల వారి వీధి కొండ ప్రాంతంలోని మెట్ల మరమత్తుల పనులకు, వాటర్ పైప్ లైన్ మరమత్తులకు టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్, మరియు కూటమి నేతలతో కలిసి శంకుస్థాపనలు చేశారు..

**రాజకీయాలను పక్కన పెడదాం..** సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటు ప్రజా ప్రతినిధులందరం ఐక్యంగా ముందుకు వెళ్దామనీ సుజనా పిలుపునిచ్చారు.. వైసీపీ కి చెందిన కార్పొరేటర్ భాపతి కోటిరెడ్డి చురుగ్గా పనిచేస్తూ అభివృద్ధికి సహకరిస్తున్నారన్నారు.పశ్చిమ అభివృద్ధిలో మేయర్ భాగస్వామ్యం కూడా అవసరమని అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మేయర్ కూడా పాల్గొనాలనీ సుజనా పిలుపు నిచ్చారు.. పశ్చిమ అభివృద్ధి కోసం మేయర్ కూడా తమతో కలిసి రావాలని తన మాటగా చెప్పమని కార్పొరేటర్ భాపతి కోటిరెడ్డి ను ఎమ్మెల్యే సుజనా కోరారు.. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటూ ముందుకెళ్దామని అన్నారు .. మరి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సుజన సూచించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఈ ఈ శ్రీనివాసరావు, డీ ఈ పురుషోత్తం, కరుణాకర్, ఎ ఈ ఖలీల్, శ్రీనివాసరావు, రామకృష్ణ కార్పొరేటర్లు మరుపిళ్ల రాజేష్ ,బుల్లా విజయ్ కుమార్, మైలవరపు రత్నకుమారి దుర్గారావు, మహాదేవు అప్పాజీరావు,అత్తులూరి ఆదిలక్ష్మి పెద్దబాబు, గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు మాధురి లావణ్య, కూటమి నేతలు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు , తిరుపతి సురేష్,బొల్లేపల్లి కోటేశ్వరరావు,మైలవరపు కృష్ణ, పగడాల కృష్ణ, వై విశ్వేశ్వరరావు , కొనికి కొండయ్య, మోరబోయిన రాంబాబు, కొప్పుల గంగాధర్, రెడ్డిపల్లి గంగాధర్, దాడి అప్పారావు,సుజనా మిత్రా కోఆర్డినేటర్లు శివకుమారి, మొక్క భవాని, జ్యోత్స్న ప్రియ, తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డుపైన వర్షపు నీటి నిలువలు ఉండకుండా మొన్సూన్ రెస్పాన్స్ టీం ఏర్పాటు

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వర్షపు నీరు రోడ్డు పైన నిల్వ ఉండకుండా మాన్సూన్ రెస్పాన్స్ టీం ఏర్పాటు చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. మంగళవారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా బెంజ్ సర్కిల్, నిర్మల కాన్వెంట్ రోడ్, పోస్టల్ కాలనీ రోడ్, పంట కాలువ రోడ్డు, ఏపీఐఐసీ కాలనీ, ఆయుష్ హాస్పిటల్ రోడ్, రామవరప్పాడు జంక్షన్, ఏలూరు రోడ్డు, గుణదల సెంటర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మొన్సూన్ రెస్పాన్స్ టీమ్ లో భాగంగా ఒక ఎనిమిటి, శానిటరీ, ప్లానింగ్ సెక్రటరీలతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటుచేసి, నగరంలో గుర్తించిన స్టాగ్నేషన్ పాయింట్లకు, పాయింట్ కి ఒక బృందాన్ని ఏర్పాటు చేసి వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే మోటార్ల సామర్ధ్యతను పెంచి వర్షపు నీరు ఎక్కువగా నిలువ ఉండే ప్రాంతాలలో 10 నిమిషాల కంటే వర్షపు నీరు నిలవ ఉండకుండా చర్యలు తీసుకునేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షపు నీరు ప్రవాహానికి అడ్డొచ్చే ఎన్క్రోచ్మెంట్స్ అన్నిటిని తీసివేయాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో గుర్తించిన రిహాబిలిటేషన్ సెంటర్లలలో ఎటువంటి మరమ్మతులు లేకుండా కనీస వసతులు కల్పించేటట్టు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డా. డి చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె. షమ్మీ, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, పర్యవేక్షణ ఇంజనీర్లు పి. సత్యకుమారి, పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్





**విజయవాడ పశ్చిమ జూలై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి ఎమ్ రోడ్ లో ఉన్న శ్రీ వత్స, ట్విన్స్ మాల్స్ ను వి ఎమ్ సి సిబ్బంది ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు.

**ఒకరిని అరెస్ట్ 40 మద్యం బాటిల్ లు స్వాధీనం.**



**మచిలీపట్నం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** ఇటీవల సుపరిపాలన కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం సందర్భంగా గనులు, భూగర్భ ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం బలరాముని పేటలో పర్యటించారు. ఈ నేపథ్యంలో స్థానిక మహిళలు మంత్రి కొల్లు రవీంద్ర కు బలరాముని పేటలో బెల్ట్ షాపులపై ఫిర్యాదు చేశారు. బెల్ట్ షాప్ లో నిర్వహిస్తున్న వారిపై మచిలీపట్నం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. బలరాముని పేటలో అక్రమ బెల్ట్ షాపులపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో బలరాముల పేటకు చెందిన మేకల మారుతి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 40 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు.ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న బెల్ట్ షాపుల నిర్వహణను ఎక్సైజ్ శాఖ అధికారులు హెచ్చరించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అనధికార మద్యం అమ్మకాలపై తరవుగా దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపుల వివరాలను ఎక్సైజ్ శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఉపేక్షించబోమని, బెల్ట్ షాపులపై కేసులో నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సీఐ లక్ష్మణరావు, సిబ్బంది సుబ్రమణ్యం, వేణు ,రంజిత్ ,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆషాడ సారె ను సమర్పించిన మహిళ భక్తులు



**మచిలీపట్నం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** మచిలీపట్నం రాబర్ట్ సన్ పేటలో వేంచేసియున్న శ్రీ రంగనాయక స్వామి వారి దేవస్థానం నందు ఆషాడ మాసం సందర్భంగా దేవస్థానమునకు వచ్చు భక్తులు మహిళా మాతలు, సహ సీనులు, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు ఆషాడ సారె సమర్పించనున్నారు. తదుపరి దేవస్థానములో దీపాలకరణ, పారాయణం చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి అమ్మవార్ల తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా దేవస్థాన కార్య నిర్వహణ అధికారి మాకపాటి సత్య ప్రసాద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలు



**కోడూరు, జూలై 22 (వార్తా ప్రభ) :**కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామం ప్రధాన సెంటర్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద పలువురు వైసీపీ నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రమాదంలో లింగన్నకోడు వంతెన.



**చల్లపల్లి: అవనిగడ్డ: జులై 22(వార్తాప్రభ ప్రతినిధి)**చల్లపల్లి మండలం కొత్తమాజేరు వెళ్లే లింగన్నకోడు వంతెనపై నిలిచిన రాకపోకలు. వంతెన అప్రోచ్ కోతకు గురికావడంతో పాటు రహదారి కింద ఊల పడటంతో రోడ్డు మధ్యలో రంధ్రం పడి పెరిగి పెద్దదైంది. గుండేరులో నీటిప్రవాహం జరుగుతూనే ఉండటంతో వంతెనకు అనుసంధానంగా వున్న కొద్దిపాటి నడకదారి సైతం పూర్తిగా కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో ద్విచక్ర వాహనదారులు సైతం చుట్టూ తిరిగి గ్రామానికి వెళ్లాల్సిందే. తాటి బొందు అడ్డు పెట్టి రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు.

# ఎంపీ మిధున్ రెడ్డి అరెస్టును ఖండించిన వైసీపీ జిల్లా ఇన్చార్జి డిఎన్ఆర్.



**కైకలూరు జులై 22 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఈరోజు సాయంత్రం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ, పార్లమెంట్ పరిశీలకులు%ఽ% శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ , ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ , ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయ ప్రకాష్, చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయ రాజు, కార్యకర్తలు,నాయకులతో కలిసి నిరసన తెలియజేశారు

# రసాయనిక ఎరువులు 15 శాతం మేర తగ్గించండి

**-మైలవరం ఏడిఏ శ్రీనివాసరావు**

**చంద్రాల,వెదురుబిడెం గ్రామాలలో పొలం పిలుస్తోంది**



**మైలవరం:జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** రసాయనిక ఎరువులు 15శాతం మేర తగ్గించుకొని వాటి స్థానంలో సేంద్రీయ ఎరువులను వాడాలని మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు యం. శ్రీనివాసరావు రైతులకు సూచించారు.మైలవరం మండలంలోని చంద్రాల, వెదురుబీడెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పాస్ఫరస్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియా (%భాదీ%) లాంటి జీవన ఎరువులు వాడటం వలన నేలలో ఉన్న భాస్వరం మొక్కకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ పి. మోనిష్ సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు వివరించారు.నాణ్యమైన పంట దిగుబడి తక్కువ పెట్టుబడితో సాధించవచ్చని తెలిపారు.స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియా కౌలురైతు –గుర్తింపు కార్డుల గురించి వివరించారు.ఇంకా కౌలురైతు గుర్తింపు కార్డులు తీసుకోవలసిన రైతులు వెంటనే తీసుకోవాల్సిందిగా సూచించారు.నానో యూరియా మరియు నానో డిఏపి వినియోగించి రసాయన ఎరువులను ఐదుశాతం మేర తగ్గించవచ్చని తెలిపారు.ప్రతిరైతు మట్టి పరీక్ష చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పశు సమర్థత శాఖ అధికారి డాక్టర వి.దివ్య, ఏఈఒ నాగరాజు నాయక్, వి ఏ ఏ సాయినాథ్, అన్నపూర్ణ, దివ్య పాల్గొన్నారు.

# హరిహర వీరమల్లు సినిమా చరిత్ర సృష్టిస్తుంది -ఎమ్మెల్సీ.



**కైకలూరు జులై 22 (వార్తా ప్రభ)** జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ తాజాగా నటించిన చిత్రం హరిహర వీరమల్లు సినిమాను జనసైనికులు జయప్రదం చేయాలని రాష్ట్ర శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కోరారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం మండలంలోని ఆటపాక ఎమ్మెల్సీ కార్యాలయం నందు జయమంగళ వెంకటరమణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి హరిహర వీరమల్లు సినిమాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ,తమ అధినేత పవన్ కళ్యాణ్ ఎప్పుడు సినిమా తీసినా సమాజానికి తన సినిమా ద్వారా ఏదో ఒక మంచి మెసేజ్ ఇవ్వాలని సినిమా తీస్తారన్నారు.హరిహర వీరమల్లు సినిమా అనేది ఒక చరిత్ర అని అటువంటి సినిమా ప్రతి ఒక్కరు చూడాలని పిలుపునిచ్చారు. 23వ తేదీ రాత్రి బెనిఫిట్ షో వేస్తారని, 24వ తేదీ మార్నింగ్ షో ప్రారంభమవుతుందని తెలియజేశారు. అదేవిధంగా జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసి, పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బట్టు లీలా కనకదుర్గ,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిపురపు రాజబాబు,కలిదిండి మండల అధ్యక్షుడు బెల్లంకొండ బాబు, కైకలూరు అసెంబ్లీ ఐటి కోఆర్డినేటర్ కడిమి శివ బాబు, మైగాపుల రామాంజనేయులు, బొక్క వెంకటరావు, చెన్నం శెట్టి నందకిషోర్, సుధా శివ, బావిశెట్టి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదివిన పిల్లలకు మెరిట్ ప్రోత్సాహకాలు

**ట్రస్ట్ ప్రెసిడెంట్ ఓ. పి.శశిధర్**



**ఆగిరిపల్లి జిల్లా 22( వార్తా ప్రభ)** ఉపాధ్యాయుల కోరిక మేరకు, నాలుగు ఆఫీస్ టేబుల్స్ ను, లయన్స్ క్లబ్ ఆఫ్ ఇమేజ్ వారి ఇమేజ్ లయన్స్ మల్టీ ట్రస్ట్ ద్వారా, ఎం పి మోడల్ ప్రైమరీ స్కూల్, నెక్కలం గొల్లగూడెం, వారికి డొనేట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ ఓ పి శశిధర్ మాట్లాడుతూ ట్రస్ట్ చేసే సేవా కార్యక్రమాల్లో భాగంగా, ఈ టేబుల్స్ పాఠశాలకు బహుకరించినట్లు తెలిపారు. అలాగే బాగా చదివిన విద్యార్థులకు మంచి ప్రోత్సాహకాలు కూడా అందిస్తామన్నారు. ఇటీవల పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలుశ్రీమతి నాగమణి వారి భర్త ఎల్ ఎన్ ఓ వి శశిధర్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగం గా ఈ రోజు పాఠశాలకు సమకూర్చిన విలువైన వస్తువుల పట్లపాఠశాల ఉపాధ్యాయుల తరపున కృతజ్ఞతలు తెలుపుతూ అపాత్రదానం కాకుండా అవసరాలను గుర్తించి సేవలు అందిస్తున్న ట్రస్ట్ వారికి కూడా అభినందనలు తెలిపారు. మున్ముందు కూడా ఇలాంటి సేవలు వారి పాఠశాలకు అందించాల్సిందిగా కోరుతూ పాఠశాల ప్రధానోపాధ్యాయిని, శ్రీమతి. చూడామణి , శ్రీమతి. కమరున్నిసా శ్రీ. వేణు,సురేష్ కృతజ్ఞతలు ,అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి 2 కొవ్వలి. ఆనంద్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ ఎన్. వెంకటసుబ్బయ్య లు మాట్లాడుతూ ఇరవై వేల రూపాయిల విలువైన టేబుల్స్ అందదానికి సందానకర్త ఉపాధ్యాయుని నాగమణి , సంస్థ సభ్యులకు అభినందన తెలియజేస్తూ, ప్రభుత్వం సేవా సంస్థల ద్వారా పాఠశాలలకు అందుతున్న సౌకర్యాలను ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ ఆనంద్ కుమార్ , ఇమేజ్ లయన్స్ మల్టీ సర్వీస్ ట్రస్ట్ ప్రెసిడెంట్ లయన్ ఓ వి శశిధర్ , ట్రస్ట్ ట్రెజరర్ ఎల్ ఎన్ ఎన్విఎస్ శ్రీనివాసచార్యులు , క్లబ్ ప్రెసిడెంట్ లయన్ ఎన్ పద్మజ,, అడ్వైజర్స్ టు ఆర్చి లయన్ ఎన్విహెచ్ రాజేశ్వరరావు , ఎస్ఎంసి చైర్మన్ వెంకటసుబ్బయ్య, ప్రధానోపాధ్యాయిని చూడామణి , ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రుద్రవరం గ్రామంలో భారీ చోరీ

**● పాస్టర్ సుభాకరరాజు ఇంటిలో బంగారం, నగదు అపహరించిన గుర్తు తెలియని దుండగులు ● సుమారు రూ. 12 లక్షల విలువగల బంగారం చోరికి గురైనట్లు సమాచారం ● ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన. ● బాధిత కుటుంబ సభ్యురాలు పిర్యాదు ● కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**.రెడ్డిగూడెం జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో ఏదో ఒకచోట దొంగలు హల్ చల్ చేస్తునే ఉన్నారు. ఇళ్లల్లో చొరబడి నగదు, బంగారం అపహరించడం,చైన్ స్నాచింగ్స్,ఆస్తి తగాదాలలో కొందరు హత్యకు గురికావడం వంటి కేసులు నమోదవుతున్నాయి.వీటిలో కొన్ని కేసులను పోలీసులు త్వరగా చేదిస్తుండగా,మరి కొన్ని కేసులలో జాప్యం జరుగుతుంది. 360ణీ నిఘా నేత్రలు ద్వారా, సాంకేతిక పరిజ్ఞానంతో కొన్ని కేసులను పోలీసులు ఈజీగా సాల్వ్ చేస్తున్నారు.



అయితే కొన్ని కేసులలో పురోగతి ఉండటంలేదు. ఇటీవల రెడ్డిగూడెం మండల పరిధిలోని ఓ చర్చి పాస్టర్ ఇంటిలో జరిగిన భారీ చోరీపై సేకరించిన వివరాల ఇలా ఉన్నాయి ......రెడ్డిగూడెం /జి.కొండూరు: రెడ్డిగూడెం మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో సీయస్ఐ చర్చి పాస్టర్ ఇంట్లో భారీ చోరీ జరిగిన ఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది.ఈ నెల 3వ తేదీన పాస్టర్ నల్లగంగుల శుభకరరాజు(53) గుండె పోటుతో మృతి చెందారు.అయితే ఆయన అంత్య క్రియల నిమిత్తం కుటుంబసభ్యులు,బంధువులు కలిసి ఆయన స్వగ్రామం కృతివెన్ను మండలపరిధి సీతనపల్లి గ్రామానికి శుభకరరాజు మృతదేహాన్ని తీసుకువెళ్లారు.తిరిగి ఈ నెల అనగా జులై 12వ తేదీ రుద్రవరం గ్రామంలోని తమ నివాస గృహానికి వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం పగలగొట్టి ఉంది.దీంతో వారు కంగారుగా ఇంటి లోపలికి వెళ్లి బీరువా తీసి చూడగా బీరువాలో ఉన్న బంగారం, నగదు కనిపించకపోవడతో చోరీ జరిగినట్లు నిర్ధారణకు వచ్చి చర్చి సంఘస్తులకు తెలియజేశారు.వెంటనే సంఘస్తులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు.అనుమానితులను పిలిచి ఎంక్వయిరీ చేసినట్లు సమాచారం.ఈ చోరీలో సుమారు రూ. 13 లక్షల విలువకలిగిన బంగారు ఆభరణాలు 2 బంగారు గాజులు, నల్లపూసల తాడు,4 జతల చెవి దిద్దులు,ఒక జత జోకాలు, 3 ఉంగరాలు, 2 చిన్న పిల్లల ఉంగరాలు,ఒక జత చెవుల జోడు,2 చైన్లు వీటితో పాటు రూ. 25 వేల నగదు ను ఎవరో దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ట్రాన్ఫర్ (బదిలీ)పై రెండు సంవత్సరాల క్రితం రుద్రవరం గ్రామంలోని సీయస్ఐ చర్చి పాస్టర్ గా నల్లగంగుల శుభకర రాజు వచ్చారు.కుటుంబంతో సహా వచ్చి చర్చి వెనుక ఉన్న ఇంటిలో నివాసం ఉంటున్నారు. శుభకరరాజు సతీమణి విమల వీరికి నలుగురు కుమార్తెలు ఉన్నారు.కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి జీవన ఎరువులు వినియోగించండి-ఎంపిడివో

**కోడూరు,కుంటముక్కల గ్రామాలలో పొలం పిలుస్తోంది**



**జి.కొండూరు:జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి వాటికి ప్రత్యామ్నాయంగా జీవన ఎరువు లు వినియోగించాలని ఎంపిడివో బి.వి.రామకృష్ణ నాయక్ రైతులకు సూచించారు.పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోడూరు, కుంటముక్కల గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు స్థానిక తహశీల్దార్ సిహెచ్.వెంకటేశ్వర్లు ఎంపీడీవో హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు పీయం-ప్రణమ్ లో భాగంగా రసాయన ఎరువులను 15 శాతం తగ్గించాలని, వీటికి బదులుగా సేంద్రియ ఎరువులు వినియోగించాలని రైతులకు అవగాహన కల్పించారు. నత్రజని ఎరువులు ' రైజోబియం, అజటోబాక్టర్, అజోస్పైరిల్లం, మైకోరైజా మొదలగునవి వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కలకు ఉపయోగపడుతుందన్నారు.భూమిలో కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్ ఎక్కువగా వాడటం వల్ల కొంతమేరకు ఎరువులు మొక్కలు తీసుకోలేని పరిస్థితులలో ఉంటాయన్నారు.జీవన ఎరువులు వాడేటప్పుడు (కాలపరిమితి 6-12 నెలలు) గడువు మించని ఎరువులు వాడాలని తెలిపారు.నేలలో తగినంత తేమ ఉండాలనీ,రసాయనిక ఎరువులు మరియు పురుగు మందులతో కలిపి వాడకూడదన్నారు. యూరియా మరియు డిఏపి లకు బదులుగా నానో యూరియా (500 మి.లీ),నానో డిఏపి (500మి. లీ) ఎకరానికి పిచికారి చేస్తే ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



# మద్యపాన ప్రియులకు రైతుల విజ్ఞప్తి.

**పెనుగంచిప్రోలు, జులై 22( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు మండలం లో రోడ్డు ప్రక్కన వున్న పొలాలల్లో బీరు సీసాలు పగలీ వండటం తో రైతులు మందు బాబులకు ఒక విజ్ఞప్తి చేస్తున్నారు. మీరు మీ సొంత ఖర్చుతో తాగుతున్నారు. తప్పు లేదు.. కానీ.. దయచేసి చిన్న మనవి! ఇప్పటి నుండి రైతులకు పంట పొలాల్లో వ్యవసాయ పనులు ఎక్కువగా ఉంటాయి. అలాంటి రైతుల పంట పొలాల్లో మీరు తాగిన మద్యం సీసాలు పగలకొట్టకుండా ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఉంటారని రైతన్నలు ఆశిస్తున్నారు.ఎందుకంటే మీరు పగలగొట్టి విసిరేసే మద్యం సీసా పెంకులు పొలం దున్నేటప్పుడు వారి అరికాళ్ళల్లో కానీ, ఎద్దుల అరికాళ్ళల్లో కానీ,గుచ్చుకుంటే ఎంత బాధగా ఉంటుందో కొంచెం మనిషిగా, మానవత్వంగా ఆలోచించండి, అన్ని విజ్ఞప్తి చేస్తున్నారు..

# చిలుకూరు డ్వాక్రా సంఘాల రభస

**అధికారం పార్టీ నాయకులు వేధిస్తున్నారని వీవోఏ ఆరోపణలు**

**నిధుల గోల్మాల్ పై ప్రశ్నిస్తే ఆరోపణలా - డ్వాక్రా మహిళలు**




**ఇబ్రహీంపట్నం, జులై 22 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని చిలుకూరు గ్రామ స్వయం సహాయక సంఘాల స్త్రీ నిధి రుణాల్లో గోల్ మాల్ జరిగినట్లు బాధితులు మంగళవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. సేకరించిన సమాచారం ప్రకారం గ్రామంలోని 13 గ్రూపుల నుంచి వీవోఏ రూ.11.10 లక్షలు స్వాహా చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. దీనిపై బాధితులు ఇటీవల వీవోఏను ప్రశ్నించగా ఆమె ఆత్మహత్యాయత్నం చేసినట్లు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఆత్మహత్యాయత్నం చేసిన సదరు వీవోఏ తనను గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఏడాది నుంచి ఉద్యోగం నుంచి తొలగించేందుకు ప్రయత్నించడమే కాకుండా లైంగికంగా వేధిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇటు డ్వాక్రా మహిళలు, అటు వీవోఏ ఫిర్యాదులపై పోలీసులు విచారణ ప్రారంభించారు. విచారణ అనంతరం వాస్తవాలు వెల్లడిస్తామని సీఐ ఎ.చంద్రశేఖర్ తెలిపారు.

**నిధుల గోల్మాల్పై ప్రశ్నించినందుకు ఆరోపణలా** స్త్రీ నిధి రుణాల్లో వీవోఏ అవకతవకలపై ప్రశ్నించినందుకు గ్రామ పెద్దపై ఆరోపణలు చేయడం తగదు. స్వాహా చేసిన డబ్బు తిరిగి చెల్లించకుండా తప్పించుకునేందుకు నిరాధారమైన ఆరోపణలు చేసి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం సరికాదు. డబ్బులు విషయమై సభ్యులు నిలదీయడంతో వీవోఏ పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారించి మాకు న్యాయం చేయాలని.

13 స్వయం సహాయ సంఘాల సభ్యులు తెలిపారు.

**అధికారం పార్టీ నాయకులు వేధిస్తున్నారని వీవోఏ ఆరోపణలు** అధికారం మాది.. నేను చెప్పినట్టు వినాలి.. నాకు చెప్పి చేయాలి.. లేకుంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని అధికార పార్టీ నాయకుడు బెదిరిస్తున్నాడు. అంతేకాకుండా ఏడాది నుంచి లైంగికంగా వేధిస్తున్నాడు. ఈ వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాను. స్త్రీ నిధి రుణాల్లో అవకతవకలు నిజమని తేలితే నేను ఎదుర్కొంటాను.

# ఆశయం ఆచరణ కలగలిసిన విప్లవకారుడు

**కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ నివాళులు అర్పించిన పోతినేని సుదర్శన్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** కొత్తగూడెం,ఆశయం ఆచరణ కలగలిసిన విప్లవకారుడు అచ్యుతానందన్ అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు.స్థానిక మంచికంటి భవన్లో అమరజీవి కామ్రేడ్ వి ఎస్ అచ్చుతానందన్ సంతాప సభను సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ అధ్యక్షతన నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన వి.ఎస్ కమ్యూనిస్టు పార్టీ లో చేరి అనేక పోరాటాల కు నాయకత్వం వహించారని అన్నారు, సిపిఎం పార్టీ ఆవిర్భావ సభ్యుడి నుంచి కేరళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వరకు వి.ఎస్ ప్రజా జీవితం ఆదర్శనీయమని అన్నారు, కేరళ రాష్ట్రంలో ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడిని అన్నారు, కమ్యూనిస్ట్ ఉద్యమ శిఖరంలా ఆయన ఎదిగారని తెలిపారు,17 సంవత్సరాల వయస్సులో కమ్యూనిస్ట్ పార్టీలో చేరి కృష్ణ పిళ్లై నాయకత్వంలో భూస్వాముల, పెట్టుబడిదారుల వ్యతిరేక పోరాటాల్లో పాల్గొన్నారని అన్నారు,1964లో కమ్యూనిస్ట్ పార్టీ విడిపోయినప్పుడు, 32 మంది స్థాపక సభ్యులలో ఒకరిగా ఉన్నారు. 1980%-%1991 మధ్య కేరళ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని,7 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని 2006%-%2011 మధ్య కేరళ ముఖ్యమంత్రిగా, 2011%-%2016 వరకు ప్రతిపక్ష నేతగా పనిచేశారని అన్నారు ,ఎంత ఎదిగినా నిరాడంబరంగా జీవించారన్నారు,2007లో శబరిమల దేవస్థానాన్ని దర్శించిన మొదటి కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రిగా చరిత్ర సృష్టించారు అన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి,కె.బ్రహ్మాచారి,,కారం పుల్లయ్య,లిక్కి బాలరాజు,అన్నవరపు సత్యనారాయణ,రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మా, కే శ్రీధర్ ఎస్ ఏ నబీ దొడ్డా రవి మర్మం చంద్రయ్య ఎలమంచి వంశీకృష్ణ వీర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంను నిర్వహించిన మాజీ కౌన్సిలర్ బత్తిన దాసు



**మచిలీపట్నం :జులై 22 :(వార్తా ప్రభ ప్రతినిధి** ఒకటో వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ బత్తిన ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక దేవుడు చెరువు ఏరియాలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తిన దాసు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటింటికి కరపత్రాలను అందజేస్తూ పింఛన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు తదితర పథకాలపై అవగాహన కల్పించారు. ఏడాదిలో ఏపీ ప్రభుత్వం సాధించిన విజయాలు, రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల ప్రకారం సూపర్ సిక్స్ పథకాలలో నూటికి 70% హామీలను అమలు చేసిందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాతులూరి నాంచారయ్య, జగదీష్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాశ్రమంలో డాక్టర్ కాగిత కృష్ణ చంద్ కు సత్కారం.



**మండవల్లి జులై 22 (వార్తా ప్రభ)** ఇటీవల కాలంలో ఒకేరోజు రికార్డు స్థాయిలో 18 మందికి యాంజియో గ్రాములు చేసి అందులో అవసరమైన 9 మందికి ఆపరేషన్ చేసి వారి ప్రాణాలను కాపాడిన ఘనత ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కాగిత కృష్ణచంద్ కే దక్కిందని,అలాంటి వ్యక్తికి సత్కారం చేయడం మనందరి అదృష్టమని కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, దత్తాశ్రమం ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్ శంకర్ ప్రశంసించారు.మంగళవారం మండవల్లి మండలం లోకుమూడి దత్తాశ్రమం నందు అబ్దుల్ కలాం అవార్డ్ గ్రహీత,ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కాగిత కృష్ణచంద్ కి చిరు సత్కారం చేశారు.ముందుగా ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురజాడ మాట్లాడుతూ వైద్యులు కృష్ణ చంద్ మన ఆంధ్రప్రదేశ్లోనే కాక తెలంగాణ, కర్ణాటక, తమిళ్నడు రాష్ట్రాల నుండి వచ్చిన క్రిటికల్ గుండె సంబంధిత పేషెంట్లకు సత్వర ఆపరేషన్లు చేశారన్నారు.ఇతర అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, లండన్, సింగపూర్ మరియు బంగ్లాదేశ్ నుంచి వచ్చిన క్రిటికల్ గుండె సంబంధిత వ్యాధులైన గుండెలో రంధ్రం లాంటి అనేక ఇతర మొండి జబ్బులకు ట్రీట్మెంట్ ఇచ్చి మెరుగైన వైద్యం అందించారని డాక్టర్ కృష్ణచంద్ సేవలను కొనియాడారు.కార్యక్రమంలో రుద్రపాక రత్నారావు, బండి తులసిరావు, వేంద్ర నాగరాజు, బొల్లా శ్యామల రాజు గౌడ్, బొర్రా సత్యనారాయణ, బొక్కా వెంకటరావు, చిట్టి బొమ్మల కనకదుర్గ, దాసరి శ్రీను,సింహాద్రి కేదార్, వీరంకి సత్యనారాయణ, నాగబాబు,శివ, మామిడి శెట్టి నాగమురి, గెద్దాడ సూర్య ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నమాల శామ్యూల్ ను ఘనంగా సన్మా నించిన వై.సి.పి. నేతలు



**పెనుగంచిప్రోలు, జూలై 22 (వార్తాప్రభ) :** వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు పల్నాడు, గుంటూరు జిల్లాల ఎస్.సి. విభాగం ఇన్ చార్జ్ కన్నమాల శామ్యూల్ మొదటి సారి పల్నాడు రావడం తో వైయస్సార్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మాజీ శాసనసభ్యులు .టీ.జే.ఆర్.సుధాకర్ బాబు మరియు రాష్ట్ర ఎస్సీ విభాగ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు ల ఆదేశాల మేరకు ఎస్సి విభాగ కమిటీ నియామకాలలో భాగంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరియు పల్నాడు గుంటూరు జిల్లాల ఎస్సి విభాగ ఇన్చార్జ్ కన్నమాల శామ్యూల్ మంగళవారం పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్, పల్నాడు జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మరియు నరసరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త,గజ్జాల సుధీర్ భార్గవ్ రెడ్డి,వినుకొండ నియోజకవర్గం సమన్వయకర్త బొల్లా బ్రహ్మనాయుడు ను మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. తను ఎన్టీ ఆర్ జిల్లా లో పెనుగంచిప్రోలు మండలం లో ని తోట చర్ల గ్రామం లో పుట్టి ఈ రోజు ఈ స్థాయి లో నున్నా నంటే వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అన్నారు. ఎస్సీలు అంటే షెడ్యూల్ కులాలు అన్నది భారతదేశ వాడుక, కానీ ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎస్సీలు అంటే స్టాండర్డ్ కాంక్రీట్ అని రాబోయే రోజుల్లో మనందరం సమిష్టిగా కష్టపడి మన ప్రియతమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకుంటేనే చిన్న కులాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కూటమీ ప్రభుత్వం వల్ల ఎక్కువగా నష్టపోయింది ఎస్సీ, ఎస్టీ,, బీసీ లేనని శామ్యూల్ వాపోయారు.రాష్ట్రంలో ఎక్కువగా ఎస్సీల పైన దాడులు జరగటానికి కారణం ఏంటంటే మన ఐక్యత లేకపోవడం, కాబట్టి మన రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు సారధ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి తెచ్చుకునే దిశగా కష్టపడాలని తెలిపారు,ఈ సందర్భంగా శామ్యూల్ ను పూలమాలాలతో శాలువ తో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోజిల్లా ఉపాధ్యక్షులు చావలి పెద వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శులు పులిమెల మాణిక్యం, బెథెం గాబ్రియేల్ , పందుల బుల్లెబ్బాయి,జిల్లా కార్యదర్శులు కాలే.మాణిక్యారావు, నేలటూరి సురేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు దేపంగి మరియ బాబు, బందెలవెంకటరావు,తుమ్మల గుంట రమేష్ బాబు, యమర్తి రవి, కొంపేర్ల రోశయ్య, చల్లగుండ్ల స్వామి,బండ్ల యేసుపాదం,నరసరావుపేట నియోజక వర్గ అధ్యక్షులు కుక్కల.పౌలయ్య, చిలకలూరిపేట నియోజక వర్గ అధ్యక్షులు కొచ్చెర్ల రవి కిషోర్,పెదకూరపాడు నియోజక వర్గ అధ్యక్షులు మేకల.లక్ష్మణ్,కారంపూడి మండల అధ్యక్షులు దారివేముల కిరణ్, దుర్గి మండల అధ్యక్షులు మాచర్ల యేసు, మాచర్ల మండల అధ్యక్షులు నాగెండ్ల రామ్ మోహన్ రావు,అచ్చంపేట మండల అధ్యక్షులు శిఖా తిమోతి,బెల్లంకొండ మండల అధ్యక్షులు గడ్డిపర్తి చిన బాబు,పెదకూరపాడు మండల అధ్యక్షులు మన్నవ.జోసెఫ్,శావల్యపురం మండల అధ్యక్షులు దార మోషే,వినుకొండ మండల అధ్యక్షులు కొమ్మతోటి పాపారావు,వినుకొండ పట్టణ అధ్యక్షులు రెడ్డిబోయినా ప్రవీణ్, ఏరువ కాశయ్య, దొర్లడ.రవి తదితరులు పాల్గొన్నారు

# భారీ నకిలీ మద్యం రాకెట్‌ను భగ్నం చేసిన ఆంధ్రప్రదేశ ఎక్సైజ్ శాఖ

**• 36 మంది అరెస్టు, 2200 లీటర్లకు పైగా అక్రమ స్పిరిట్ స్వాధీనం.అంత ర్రాష్ట్ర ముఠా అరెస్ట్**





**విజయవాడ, జూలై 22 (వార్తాప్రభ) :** నకిలీ మద్యం వ్యాప్తిని అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ నిర్వహిస్తున్న ప్రత్యేక దాడుల ఫలితంగా భారీ విజయం నమోదు అయ్యింది. ఆధునీకరించిన నిఘా వ్యవస్థ, డేటా విశ్లేషణ ఆధారంగా చేపట్టిన చర్యల్లో ముప్పై ఆరు మందిని అరెస్టు చేయడంతో పాటు రెండు వేల రెండు వందల ముప్పది రెండు లీటర్లకు పైగా అక్రమ స్పిరిట్, నకిలీ మద్యం బాటిళ్లు, లేబుళ్లు, ప్యాకింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం ప్రధానంగా ప్రజారోగ్యం, నాణ్యమైన మద్యం సరఫరాపై దృష్టి సారించగా, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పలుమార్లు నకిలీ మద్యం నిర్మూలనపై పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ మీనా ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిఘా చర్యలు చేపట్టారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డేటా ఆధారంగా స్పిరిట్ విని యోగంలో అనుమానాస్పద మార్పులను గుర్తించి ప్రత్యేక దాడులు నిర్వ హించారు. జూన్ నెల 23 తేదీ నుంచి జూలై 22 వ తేదీ వరకు కోరిం గిపాలెం, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, బాపట్ల, నెల్లూరు జిల్లాల్లో దాడులు జరిగాయి. నకిలీ మద్యం తయారీకి ఉపయోగించే ఖాళీ బాటిళ్లు, సీలింగ్ యంత్రాలు, లేబుళ్లు, మిషన్లు స్వాధీనం చేసుకోవటం జరిగింది.

**కృష్ణ ఫార్మా ప్రధాన కేంద్రంగా బయటపడిన ముఠా..** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ జిల్లాలో ఉన్న కృష్ణ ఫార్మా కంపెనీ ఈ ముఠాకు మూలంగా గుర్తించబడింది. కరోనా మహమ్మారి సమయంలో తాత్కాలికంగా మంజూరైన అనుమతిని దుర్వినియోగం చేస్తూ, స్పిరిట్‌ను హ్యాండ్ రబ్ పేరుతో డెనేచర్ చేయకుండా నేరుగా నకిలీ మద్యం తయారీదారులకు పంపినట్లు విచారణలో తేలింది. కంపెనీ యజమాని మల్లికార్జున రావు నేరాన్ని ఒప్పుకున్నాడు. అతడు రుత్తల శ్రీనివాస్ అలియాస్ అబ్దుల్ కలాం, చరణ్జీత్ సింగ్ సెథీలకు స్పిరిట్ సరఫరా చేసినట్లు అధికారుల విచారణలో వెల్లడైంది.

**ఇతర రాష్ట్రాల్లోనూ దాడులు..** ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ఇచ్చిన సమాచారంతో తెలంగాణ ఎక్సైజ్ అధికారులు స్పందించి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో జూలై 21 వ తేదీన ఎనిమిది వందల లీటర్ల స్పిరిట్, నకిలీ లేబుళ్లు, ఖాళీ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ముంబయిలోని సరఫరాదారుల నుంచి తెచ్చిన ఖాళీ బాటిళ్లు, బ్రాండ్ లేబుళ్లు కూడా నిందితుల వద్ద లభించాయి.

**ప్రజారోగ్యం పరిరక్షణకు చర్యలు..** డెనేచర్ చేయని స్పిరిట్‌ను నేరుగా మద్యం తయారీలో వాడటం వల్ల ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. కమిషనర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ, నిఘా వ్యవస్థను ఆధునీకరించి, డేటా ఆధారంగా చర్యలు చేపట్టడం వల్లే ఈ ముఠాను ఛేదించగలిగామని తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ మాట్లాడుతూ, ప్రతి నేరంలో భాగమైన వ్యక్తిని గుర్తించి శిక్షించడానికి శాఖ పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. నిఘా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, భవిష్యత్తులో ఇటువంటి ముఠాలకు రాష్ట్రంలో తావు ఉండదని స్పష్టం చేశారు.

**తదుపరి చర్యలు..** కృష్ణ ఫార్మా కంపెనీ లైసెన్సు రద్దు చేయాలని తెలంగాణ అధికారులను ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ కోరనుంది. అంతర్రాష్ట్ర సమన్వయంతో మిగిలిన నిందితులను గుర్తించి శిక్షించే ప్రక్రియ కొనసాగుతుంది. నకిలీ మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ ఆపరేషన్‌తో ప్రజలకు నాణ్యమైన మద్యం అందే మార్గం సుగమం అయింది. నిబంధనలు పాటించే మద్యం వ్యాపారానికి భరోసా పెరిగింది. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం చర్యలను మరింత వేగవంతం చేసింది.

# లయన్స్ క్లబ్ ద్వారా సేవలు విస్తృతం చేయాలి

**• పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ శివశంకర్**

**హనుమాన్ జంక్షన్,జూలై 22 (వార్తాప్రభ) :** ప్రపంచవ్యాప్తంగా 220 పైగా దేశాల్లో 107 సంవత్సరాలకు పైగా అత్యవసర సేవలు అందిస్తున్న ఏకైక స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ మాత్రమే అని క్షేత్రస్థాయిలో లయన్స్ క్లబ్స్ ద్వారా సేవలు మరింత విస్తృతం చేయాలని పాస్ట్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ లైన్ లింగం శివశంకర్ అన్నారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిన్న రాత్రి వైభవంగా నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా దృష్టి సంరక్షణ,అన్న ప్రసాద వితరణ, యువత సాధికారత , మధుమేహంపై అవగాహన, పర్యావరణ పరిరక్షణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోట్లాదిమంది ప్రజల అవసరాలను గమనించి సేవలు అందిస్తుందని తెలిపారు . ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు విపత్తు సాయంగా కోట్లాది రూపాయలు వెచ్చించిన ఘనత లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థకే దక్కుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వారెన్ బఫెట్ బిల్ గేట్స్ లాంటి మేధావులు లయన్స్ క్లబ్ తో పనిచేయటానికి ఆసక్తి చూపుతున్నారంటే లయన్స్ ఇంటర్నేషనల్ గొప్పతనం అర్థమవుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో కూడా ప్రజల అవసరాలను గుర్తించి అనుగుణంగా సేవలందించేలా నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా పంచకర్ల చక్రవర్తి, కార్యదర్శిగా మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారిగా అక్కినేని రాఘవేంద్రరావు,



నందిగం స్వామి ,ఆళ్ల గోపాలకృష్ణ, గూడపాటి రత్న శేఖర్ లతో కూడిన కార్యవర్గాన్ని లైన్స్ జిల్లా పూర్వపు గవర్నర్ మిరియాల వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ మాజీ గవర్నర్లు జే ఎన్ శంకర్ గుప్తా, వై పి సి ప్రసాద్, గద్దే శేషగిరి, వైస్ గవర్నర్ శ్రీనివాస రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దినేని చక్రధర్, ముత్య ప్రసాద్ ,దుత్తా శ్రీనివాస్, కొల్లి రామకృష్ణ ప్రసాద్, జాన్ బాబు, భాను సుందర్ కుమార్, రీజినల్ చైర్మన్ గాజుల రామారావు, టిడిపి నాయకులు దయాల రాజేశ్వరరావు, మూల్పురి సాయి కళ్యాణి, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, రాజీవ్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్,చిన్నాల చిన్నా, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

# అమరావతిలో ప్రత్యేక పాస్‌పోర్ట్ మొబైల్ వ్యాన్ క్యాంప్





**అమరావతి,జూలై 22 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం (ఆర్ పి ఓ) ప్రత్యేక పాస్‌పోర్ట్ మొబైల్ వ్యాన్ ను ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పౌరులకు పాస్‌పోర్ట్ సేవలను మెరుగైన రీతిలో అందించడంలో ఈ మొబైల్ వ్యాన్ సేవ ఒక ముఖ్యమైన అడుగు ఈ నెల 22 మరియు 23 ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (ఏపిసిఆర్డిఏ) వారి తుల్లూరు కార్యాలయంలో మొబైల్ వాన్ యొక్క మొదటి డ్రైవ్ అమరావతిలో జరుగుతోంది. పాస్‌పోర్ట్ సేవల లభ్యత, సామర్థ్యం మరియు వినియోగదారు- స్నేహపూర్వకతను పెంపొందించడం, వాటిని ప్రజలకు మరింత చేరువ చేయడం ఈ క్యాంప్ లక్ష్యం.ఈ క్యాంప్ పాస్‌పోర్ట్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మరియు విదేశాంగ మంత్రిత్వ శాఖ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. రాబోయే వారాల్లో, ఈ వ్యాన్ చారిత్రక ప్రాముఖ్యతకు ప్రసిద్ధి చెందిన కూచిపూడి, మంగళగిరి మరియు మచిలీపట్నం వంటి ముఖ్యమైన ప్రదేశాలను పర్యటించనుంది అని ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి శివ హర్ష అన్నారు.

# గుడివాడ ఆటోమొబైల్ రంగ ఖ్యాతిని మరింత పెంపొందిస్తాను : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

**• వేలాది మంది వాహనదారుల సమస్యలను.. ఏపీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే..**





**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** దశాబ్దాల చరిత్ర కలిగిన గుడివాడ ఆటోమొబైల్ రంగ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఏ.టి.ఎస్ విధానం వల్ల గుడివాడలోని వేలాది వాహనా దారులకు కలిగే ఇబ్బందులు మరియు నష్టాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.. జేఏసీ నాయకులతో కలిసి ఏపీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా దృష్టికి మంగళవారం సాయంత్రం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులతో కలిసి విజయవాడ లోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే రాము వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ఏ.టి.ఎస్ సెంటర్ ను జిల్లాకు ఒక మూలగా ఏర్పాటు చేయడం వల్ల కలిగే నష్టాలను కమిషనర్ కు వివరించామన్నారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకున్న కమిషనర్ సిన్హా కానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. తాను ఏ ఒక్కరికి వ్యతిరేకం కాదని, జిల్లాలోని అత్యధిక మంది వాహనదారులకు కలిగే ప్రయోజనాలకు ప్రాధాన్యత నిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము అన్నారు. అధికారులు కూడా స్పందించి జిల్లాలోని అత్యధిక మంది వాహనదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా వాహనదారుల సమస్యలను గుర్తించి స్పందించిన ఎమ్మెల్యే రాముకు గుడివాడ ట్రాన్స్ పోర్ట్ వాహనదారుల జేఏసీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తాము ఎన్ని పోరాటాలు చేసిన, అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోయామని, ఎమ్మెల్యే రాము చొరవతో సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి చెరువ కావడం సంతోషకరమని జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడుసుమిల్లి శ్రీనివాస్, జేఏసీ నాయకులు గుత్తా చంటి, గోళ్ళ శివ, ఆర్. ప్రసాద్, ఆవుల రఘు, అడ్డాల నాని,మణికంఠ ,టాక్సీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెదబాబు, దుర్గారావు, వ్యాన్ స్టాండ్ ప్రెసిడెంట్ గోపాలరావు, మెరుగుమల రాము, వై. ప్రసాద్ మరియు రవాణా వాహన యజమానులు తదితర వాహనదారులు ఎమ్మెల్యే రాముతో కలిసి ట్రాన్స్ పోర్టు కమిషనర్ను కలిసిన వారిలో ఉన్నారు.

# జేసిఐ గుడివాడకు 3ప్రతిష్టాత్మకమైన అవార్డ్స్..



**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్ నందు జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ రీజినల్ కాన్ఫరెన్స్ రీజియన్ బి మిడ్ కాన్ "బి కింగ్స్ ఓపెరా" జోన్ వైస్ ప్రెసిడెంట్ జి ఎస్ ఆర్ అరవింద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వపు జాతీయ అధ్యక్షులు రామకృష్ణ, పాస్ట్ జోన్ ప్రెసిడెంట్ జేసీ భరత్, పూర్వపు న్యాయ సలహాదారుడు జి ఎల్ ఎన్ వి అప్పాజీ, ఫాస్ట్ జోన్ ప్రెసిడెంట్స్ మురళీమోహన్, వేదాంతం రాహుల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు జిఎస్సార్ అరవింద్ యొక్క నాయకత్వ పటిమ ను, రీజియన్ను ప్రగతి పథాన నడిపించిన తీరును కొనియాడారు.ఈ మిడ్ కాన్ నందు జేసిఐ గుడివాడకు ప్రతిష్టాత్మకమైన మూడు అవార్డ్స్ లభించాయి. ఈ కార్యక్రమంలో జేసీఐ గుడివాడ అధ్య క్షులు లక్కీ జైన్, కార్యదర్శి మౌనిష్, కోశాధికారి వంశీ, పూర్వ అధ్యక్షు లు సిహెచ్ మల్లిక్, రామ్ సుధీర్, కిరణ్ కుమార్, ఉరిటి రామారావు, అన్నం వీరాస్వామి, మానస్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు జీవరత్నంకు సన్మానం



**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేయుచున్న గంటపల్లి జీవరత్నం (హెచ్ జి – 73) రిటైర్మెం ట్ అయిన సందర్భంగా గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పదవీ విరమణ అనివార్యమన్నారు. ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు గారు గంటపల్లి జీవరత్నం రిటైర్మెంట్ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరి సమక్షంలో వారికి ఘన సత్కారం చేసినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వి భాగ్యవతి, స్టేషన్ రైటర్ కె. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్స్ రామకృష్ణ, వీరాస్వామి, రామచంద్రరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది అందరూ పాల్గొని జీవరత్నం కి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి.. ఆయన్ని పూర్తి ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ వారికి అభినందనలు తెలియజేసారు.

# డ్రైనేజీల్లో పనులు వేగవంతం చేయండి : ఎమ్మెల్యే రాము

**• డ్రైనేజీల్లో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..**



**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** అలసత్వానికి తావు లేకుండా డ్రైనేజీల మరమ్మత్తులు ఇతర అభివృద్ధి పనులను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. రైతాంగ ప్రయోజనాలకు ప్రాధాన్యతనీస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైనేజీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని డ్రైనేజీ శాఖ డి.ఇ నాగేంద్ర కుమార్, ఏ.ఈ. అనిల్ కుమార్ లు ఎమ్మెల్యే రాము వివరించారు. ఈ మేరకు గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రామును కలిసిన అధికారులు మంగళవారం ఉదయం వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా డ్రైనేజీల్లో తూడు.. కాడ తొలగింపు, ఇతర అభివృద్ధి పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా చంద్రయ్య డ్రైన్ లో ఉన్న గండ్లు పూడ్చాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశామని ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రత్యేక దృష్టి పెట్టి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా మేజర్ డ్రైన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా ఇప్పటికే చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రైతాంగ సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ జాగృతి గుడివాడ ఆధ్వర్యంలో 26 కేజీల బియ్యం బస్తాల వితరణ..



**గుడివాడ,జూలై 22 (వార్తాప్రభ) :** మంగళవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం లో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శాఖాంబరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ క్రమంలో గురువారం కదంబ ప్రసాదం భక్తులకి అందజేయబడును. ఈ సందర్భంగా అధ్యక్షులు జవాజి గంగరాజు కి బియ్యం బస్తా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శేగు వెంకటప్రసాద్, కార్యదర్శి కంతేటి హరినాథ్ బాబు, డిస్టిక్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు, క్లబ్ సభ్యులు శేగు బబిత, నూకల లక్ష్మీ శివజ్యోతి కటకం శ్రీ మహాలక్ష్మి పోకూరి రాజేశ్వరి దేవస్థానం సభ్యులు సముద్రాల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా పొలం పిలుస్తోంది

**• కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య , జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**నందిగామ,జూలై 22 (వార్తాప్రభ) :** మండలం పరిధిలోని కేతవీరునిపాడు గ్రామంలో రైతుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "పొలం పిలుస్తోంది" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. మంగళవారం జరిగిన ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ సా, జిల్లా అధికార యంత్రాంగం, ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి నాయకులు, స్థానిక రైతులతో కలిసి పాల్గొన్నారు.వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, రైతులకు అవసరమైన సమాచారం, సామాగ్రి అందించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య రైతులకు ఉచితంగా విత్తనాలు మరియు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సాయం రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గించడమే కాకుండా, ఉత్పాదకతను పెంచడానికి దోహదపడనున్నది. జిల్లా కలెక్టర్ లక్ష్మీ సా మాట్లాడుతూ, "రైతులు దేశ ఆర్థిక వ్యవస్థలో వెన్నెముక వంటివారు. వారికి సరైన మద్దతు, సాంకేతిక సలహాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చవచ్చు," అని అన్నారు.తంగిరాల సౌమ్య తన ప్రసంగంలో "ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడమే కాకుండా, వారికి సాంకేతిక జ్ఞానం, మార్కెట్ సమాచారం అందించేందుకు కట్టుబడి ఉంది," అని పేర్కొన్నారు. రైతులు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులతో సంప్రదించి, పంటల సాగు, చీడపీడల నివారణ వంటి అంశాలపై సలహాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు



ఈ చొరవపట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ ప్రముఖులు పాల్గొని, రైతులతో వ్యవసాయ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సేంద్రియ సాగు, డ్రోన్ వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వ్యవసాయ విస్తరణ కార్యక్రమం కేతవీరునిపాడు గ్రామ రైతులకు కొత్త ఆశలను రేకెత్తించింది.రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న ఈ చొరవలు రాష్ట్ర వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకురానున్నాయి.

# అగర్వాల్ సమాజ్ లో ఐదుగురు సలహాదారుల నియమకం



**హైదరాబాద్,జూలై 22 (వార్తాప్రభ) :** తెలంగాణ అగర్వాల్ సమాజ్ లో నూతనంగా ఐదుగురు సలహాదారులను నియమించారు. ఈ మేరకు మంగళవారం అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ కొత్త బృందం ద్వారా సమాజం యొక్క సమర్థవంతమైన మార్గదర్శకత్వం కోసం అగర్వాల్ సమాజ్ తెలంగాణలో ఐదుగురు సలహాదారులను నియమించినట్లు చెప్పారు. వీరిలో బద్రివిశాల్ బన్సాల్, చంద్రకాంత్ దకోటియా, డాక్టర్ అంజని కుమార్ అగర్వాల్, వినోద్ అగర్వాల్, హరీష్ గుప్తా ఉన్నారు. సలహాదారు నాయకత్వంలో, సమాజం దాని పురోగతిలో చాలా సహాయం పొందుతుందని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా తెలిపారు. అగర్వాల్ సమాజ్ సభ్యత్వ రుసుమును ఒక సంవత్సరానికి రూ. 350 నుండి రెండు సంవత్సరాలకు రూ. 21కి తగ్గించడంపై సలహాదారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆ తర్వాత సభ్యత్వ రుసుమును నిర్ణయించే/మార్చే హక్కు ఉంటుంది. అగర్వాల్ సమాజ్ ఎన్నికలలో కేంద్ర కమిటీ యొక్క నిష్క్రమించే అధ్యక్షుడికి, మాజీ అధ్యక్షుడికి, శాఖ యొక్క నిష్క్రమించే అధ్యక్షుడికి ఓటు హక్కు కల్పించడం, కుటుంబంలో 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి సభ్యత్వం తప్పనిసరి చేయడం, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు (మైనర్‌లు) ఉన్నవారికి ఉచితంగా సభ్యత్వం కల్పించడం వంటి సమస్యలపై చర్చిస్తామని వివరించారు. సమాజంలోని సభ్యులందరితో కలిసి పనిచేస్తున్న ఉద్యోగుల కోసం ప్రివిలేజ్ కార్డును అందించడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని తెలిపారు.

# కరణం వెంకటప్పల నాయుడుకు లైఫ్ సైన్సెస్ విభాగంలో డాక్టరేట్





**నూజివీడు,జూలై 22 (వార్తాప్రభ) :** నూజివీడు ట్రిపుల్ ఐటీలో అధ్యాపకుడు కరణం వెంకటప్పల నాయుడు లైఫ్ సైన్సెస్ విభాగంలో డాక్టరేట్ పొందారు. విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీ అధ్యాపకులు ఆచార్య ఎన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ పరిశోధన పూర్తి చేశారు. కరణం వెంకటప్పలనాయుడు గత పదహారు సంవత్సరాల నుంచి నూజివీడు ట్రిపుల్ ఐటీలో బయాలజీ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. 'ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా, ఏలూరు జిల్లాల్లో ఎంపిక చేసిన వ్యవసాయ నేల భూములపై హెవీ మెటల్ విశ్లేషణ' అనే అంశాన్ని తీసుకుని పరిశోధన చేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలకు ప్రాధాన్యత ఇవ్వడంలో, విధాన రూపకర్తలకు మద్దతు ఇవ్వడం ద్వారా వ్యవసాయ నేలల్లో ఉన్న లోహ సాంద్రతను స్థాపించడానికి వీరి పరిశోధన తోడ్పడుతుంది. అంతేగాక వ్యవసాయ పద్ధతుల గురించి రైతులు, ప్రజలలో అవగాహన కల్పించి కలుషితమైన ఆహార గొలుసుల ద్వారా ఆరోగ్య ప్రమాదాలను తగ్గిస్తుంది. దీర్ఘకాలిక నేల క్షీణతను తగ్గించడానికి పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాల వాడకాన్ని ప్రోత్సహిస్తుంది. సమగ్ర పోషక నిర్వహణను హైలెట్ చేసే ఈ పరిశోధన ప్రస్తుత వ్యవసాయరంగానికి ఎంతో అవసరమని కరణం వెంకటప్పల నాయుడు పేర్కొన్నారు. డాక్టరేట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు, సోదరులు, గ్రామస్తులతో పాటు పనిచేస్తున్న విద్యాసంస్థలోని అధికారులు, అధ్యాపకులు నాయుడికి అభినందనలు తెలియజేశారు.

# సభా మర్యాదలను మరిచిపోయి వ్యవహరించారు వైసీపీ కౌన్సిలర్లు



**తిరువూరు,జూలై 22 (వార్తాప్రభ) :** మున్సిపల్ సమావేశం అనంతరం చైర్మన్ కొలికి పోగు నిర్మల తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించిన అధికారతెలుగుదేశం పార్టీ 17వ వార్డు కౌన్సిలర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈరోజు జరిగిన మున్సిపల్ సమావేశంలో ప్రతిపక్ష వైసిపి పార్టీ సభ్యులు వ్యవహరించిన తీరు చూస్తే సభను సమావేశాన్ని అగౌరపరిచారు ఎజెండాలో పొందుపరిచిన అంశాలను చదువుతుండగా పూర్తిగా చదవనివ్వకుండా వినకుండా వైసీపీ సభ్యులు సమావేశం గందరగోళం సృష్టించారు రెండు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులుపదివార్డులకే కేటాయించారంటూ వారు చేసిన ఆరోపణ అవస్థలు కేటాయించిన10 వార్డులు పూర్తిగా వెనకబడి ఉన్న వార్డులకు మాత్రమే నిధులు కేటాయించాము వాటిని అభివృద్ధి చేసిన ఎంపీ ఎమ్మెల్యే తెచ్చే నిధుల్లో అన్ని వార్డులకి కేటాయిస్తాం అని చెబుతుండగానే వినకుండా గౌరవ చైర్మన్ పోడియం చుట్టిముట్టి ఎజెండా కాపీలు చింపివేసి చైర్మన్ టేబుల్ పై విసిరి వేశారు సభను గౌరవించడం తెలియదు వైసీపీ సభ్యులకు మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీకు ప్రత్యక్ష హెూదా లేదు కూర్చోండి అంటూ గౌరవించకుండా అగరపరిచింది మీరు ఎక్కడో చివర సీట్లు కేటాయించారు ఇప్పుడు మేము వారిని కించపరచడం లేదు వైసిపి కౌన్సిలర్ను గౌరవిస్తూనే ఉన్నాము ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అందరం కలిసి పట్టణ అభివృద్ధి చేసుకుందాం కలిసి నడుద్దామని తెలిపారు

# పుడుకుపోయిన కాల్వ... మునిగిపోయిన పంట పొలాలు



**కంకిపాడు,జూలై 22 (వార్తాప్రభ) :** ఓ రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వహకుడు ప్లాట్లుకు దారి కోసం ఎటువంటి పర్మిషన్లు తీసుకోకుండా కాల్వను పూడ్చడంతో గత మూడు రోజులుగా ఎడతెరపు లేకుండా కురుస్తున్న వర్షాలకు మురుక్కోడు కాలవ వర్షపు నీరు పారుదల లేకపోవడం వలన కాలవకు ఇరువైపుల ఉన్న పొలాల్లోకి వర్షపు నీరు వెళ్లడంతో పంట పొలాలన్నీ నీట మునిగాయి దీంతో సంబంధిత రైతులు తూములుతో కాలువను పూడ్చిన ప్రాంతానికి చేరుకొని తొలగించాలని కోరుతూ ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే కంకిపాడు ఆంజనేయ స్వామి గుడి వద్ద నుంచి కోలవెన్ను, ప్రొద్దుటూరు,దావులూరు, నెప్పల్లి, కుందేరు గ్రామాల మీదగా మురుక్కుడు డ్రైనేజీ కాలువ ప్రవహిస్తుంది. సుమారు ఈ కాలవ కింద 500 ఎకరాలు పైన రైతులు సాగు చేసి మురుగునీరుని కాలువ ద్వారా బయటికి మళ్ళీ ఇస్తారు. ఈ నేపథ్యంలో కోలవెన్ను ఐరన్ ఫ్యాక్టరీ వెనకవైపు గంగురికి చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త సుమారు మూడున్నర ఎకరాలలో వెంచర్ వేసి ప్లాట్లుగా విడగొట్టి వెంచర్ లోకి రాకపోకల కోసం మురుక్కుడు డ్రైనేజీ కాలవపై తూములు వేసి వాటిపై రబ్బీస్ రోడ్డు వేయడంతో తూములు రబ్బీసు, చెత్తాచెదారంతో పుడికిపోయింది. దీంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పారుదల లేక వర్షపు నీరు మురుగునీరు పంట పొలాల్లో వెళ్లడంతో సుమారు 100 ఎకరాల పంట పొలాలు వర్షం, మురుగునీరుతో మునిగిపోయాయి. ఈ పంట పొలాల్లో వరి నాట్లు వేశారు, మురుగు,వర్షం నీరు బయటకు వెళ్లే మార్గము లేకపోవడంతో వరి నాట్లు చచ్చిపోతాయని దానివలన మరల నాట్లు వేసుకోవడానికి అందుబాటులో నారుమడు కూడా లేదని దీంతో నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇరిగేషన్, మరియు రెవెన్యూ అధికారులు కాలవపై అనధికారకంగా నిర్మించిన దారిని తొలగించి రియల్ ఎస్టేట్ నిర్వహికుడు పై కేసు నమోదు చేసి, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించేలాగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కలెక్టర్ కి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

# ఇంటింటి సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**నందిగామ,జూలై 22 (వార్తాప్రభ) :** స్వర్ణాంధ్ర సాకారం దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 విధానంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు రానున్నాయని.. 2029 నాటికి శూన్య పేదరికం లక్ష్యంగా ఈ విధానాన్ని అత్యంత పారదర్శకంగా అమలుచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ నందిగామ మండలం, కేతవీరునిపాడులో పీ4 విధానానికి సంబంధించి బంగారు కుటుంబాల అవసరాలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంకా ఏవైనా బంగారు కుటుంబాలు రిజిస్టర్ కాకుండా మిగిలిపోయాయా? తదితర వివరాల నమోదుకు, డేటా కచ్చితత్వానికి జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర దిశ దశను మార్చే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారని, ఈ విజన్‌కు సోపానాలు అయిన పది సూత్రాల్లో మొదటిది జీరో పావర్టీ అని, సమాజం నుంచి పేదరికాన్ని పూర్తిగా దూరంచేసే లక్ష్యంతో పీ4 విధానాన్ని తెచ్చినట్లు తెలిపారు. సమాజంలో పైనున్న పది శాతం మంది సమాజంలోని అట్టడుగున ఉన్న 20 శాతం కుటుంబాలను అన్నివిధాలా పైకి తీసుకొచ్చేందుకు పీ4 విధానాన్ని తీసుకురావడం జరిగిందని.. జిల్లాలో 86,398 బంగారు కుటుంబాలను గుర్తించామని.. ఇప్పటికే 3,669 మంది మార్గదర్శులుగా ముందుకొచ్చారని, 28,992 కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది ముందుకురావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వనరులే కాదు.. బంగారు కుటుంబాల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, స్వయం ఉపాధి, ఆరోగ్య అవసరాలు వంటివాటి విషయంలో మార్గదర్శులు చేయూతనిచ్చి, పేదరికం నుంచి బయటపడేలా చేస్తారని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

**ఏ కుటుంబమూ పేదరికంతో ఉండిపోకూడదు..** సమాజంలో ఏ ఒక్క కుటుంబమూ పేదరికంతో మగ్గిపోకూడదని, పీ4 విధానంతో ఎదిగేలా చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందని, అర్హత ఉన్న కుటుంబం ఇంకా బంగారు కుటుంబాల జాబితాలో లేకుంటే ఆ కుటుంబాలను కూడా చేర్చడం జరుగుతుందన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి లేకపోవడం, రక్షిత తాగునీరు అందకపోవడం, బ్యాంకు ఖాతా, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్, విద్యుత్ సౌకర్యం లేకపోవడం తదితర వివరాల ఆధారంగా జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. పీ4 విధానాన్ని అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలుచేసేందుకు వీలుగా డేటా చాలా కచ్చితంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామసభలను కూడా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ భగవత్ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి ఒడిబియ్యం అన్న ప్రసాదం

**-ఆలయ కమిటీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**





**హైదరాబాద్, జూలై 22 (వార్తాప్రభ) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, నేతాజీ నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ భగవత్ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారి ఒడిబియ్యం అన్న ప్రసాదం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఆషాఢ మాసం బోనాల పండుగ సందర్భంగా శ్రీ భగవత్ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించిన ఒడి బియ్యం ప్రసాదం నైవేద్యం అన్నప్రసాద కార్యక్రమం వండి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి, తదుపరి భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, సాయి ఫోటో స్టూడియో వెంకటేష్ ముదిరాజ్, భేరి చంద్రశేఖర్ యాదవ్, తెలుగు సుభాష్ ముదిరాజ్, జై మాతా కిరాణా షాప్ ప్రొప్రైటర్ శంకర్ మార్వాడి, హెూటల్ వేలు, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ మెన్స్ షాప్ ప్రొప్రైటర్ కుషన్ రెడ్డి, మౌలానా, రవి నాయక్, నరేష్ నాయక్, సురేష్ నాయక్, సత్తెమ్మ మనీ మేఘుల,, జయ రెడ్డి, అంజిరెడ్డి, రాధా రాణి రెడ్డి, చిట్టెమ్మలాల్ రెడ్డి, పుష్ప రెడ్డి, చంద్రకళ, ప్రసాదు చారి రాణి, యూత్ ప్రెసిడెంట్ డీజే భవన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు. శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ అమ్మవారిల కరుణాకటాక్షాలు అందరి మీద ఉండాలి, సకాలంలో వర్షాలు పడాలి రైతన్నలు బాగుండాలి, పాడిపంటలు బాగా పండాలి అని వేడుకున్నట్లు బేరి రామచందర్ యాదవ్ తెలిపారు.

# అరిగెలవారిపల్లెలో విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ



**చంద్రగిరి,జూలై 22 (వార్తాప్రభ) :** చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలోని అరిగిలవారిపల్లి ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రం,అదేవిధంగా పనపాకంపేటలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థిని విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. ఒకటి,రెండు తరగతులకు,అంగన్వాడి కేంద్రాలకు,నోట్ బుక్స్,పెన్సిల్స్,పలక బలపం ప్యాకెట్ లను,సమర్థ సద్గురు శిరిడి సాయిబాబా గుడి ధర్మకర్త జవ్వాజి సాంబశివయ్య, పనపాకం హైస్కూల్ మాజీ యస్ యంసి చైర్మన్, పానేటి చెంగల్రాయులు సౌజన్యముతో అందజేశారు. మంగళవారం ఉదయం అరిగినవారిపల్లెలోని ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రంలో చంద్రగిరి మండలం వైస్ ఎంపీపీ బొజ్జ వెంకటరత్నం,యస్వీ జూపార్కు మాజీ డైరెక్టర్ మణియాదవ్, పనపాకం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంజువాణి,రిటైర్డ్ హెచ్ఎం అరిగిల రామచంద్రయ్యలు,పలక, బలపం ప్యాకెట్ లను, ప్రాథమిక పాఠశాలలోని ఒకటి,రెండు తరగతి లకు నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్ లను, విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. అదేవిధంగా పనపాకం ప్రాథమిక పాఠశాల,అంగన్వాడీ కేంద్రాల్లో నోట్ బుక్స్,కలర్ పెన్సిల్స్,పలక,బలపం ప్యాకెట్లను, విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హై స్కూల్ హెచ్ఎం మంజువాణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నపిల్లలప్పటినుంచి మంచి ప్రవర్తన,విద్యాబుద్ధులను ఉపాధ్యాయులు నేర్పించడంతోపాటు తల్లిదండ్రులు కూడా చొరవ తీసుకొని తమ పిల్లలను సన్మార్గంలో ప్రవర్తించే విధముగా ఇంటి వద్ద కూడా విద్యాబుద్ధులు నేర్పాలని ఆమె అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని,గ్రామాల్లోని ప్రజలందరూ మీకు దగ్గరగా ఉన్న పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని ఆమె అన్నారు. రిటైర్డ్ హెచ్ఎం అరిగిల రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేస్తున్న జవ్వాది శాంబయ్య, పానేటి చెంగల్రాయులు లు అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ బడులు చూస్తే ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండటం సంతోషం అన్నారు. మేము చదువుకునే కాలంలో స్కూల్స్ సక్రంగా లేక చెట్ల కింద సదువుకున్న రోజులన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ స్కూలుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని అందులో విద్యాబోధన కూడా అద్భుతంగా ఉందని ఆయన అన్నారు. అరకులవారిపల్లెలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులను కొన్ని ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. విద్యార్థులు అద్భుతంగా సమాధానం చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో పనపాకం హైస్కూల్ మాజీ యస్ యంసి చైర్మన్ పానేటి చెంగల్రాయులు, అరిగినవారిపల్లెలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు అనసూయ,అంగన్వాడి కేంద్రం కార్యకర్త,కెశాంతి, గీత, పనపాకం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు బి.చిట్టిబాబు అంగన్వాడి కేంద్రం కార్యకర్త కృష్ణకుమారి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎక్స్ఏటీ) 2026 కి దరఖాస్తులు ఆహ్వానం

XAT
Xavier Aptitude Test

**విజయవాడ,జూలై 22 (వార్తాప్రభ) :** దేశంలో ఎంబీఏ /పీజీడీఎం ప్రవేశాలకు విశ్వాస ప్రవేశ పరీక్షగా పేరు కలిగిన జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఎక్స్ఏటీ) 2026 కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జేవియర్ అసోసియేషన్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎక్స్ఏఎంఐ) ప్రతినిధి చెప్పారు. జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఎక్స్ఎల్ఆర్ఐ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎక్స్ఏటీ 2026 పరీక్ష జనవరి 4 న దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. 75 ఏళ్లకు పైగా శాశ్వత వారసత్వంతో, జేవియర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఎక్స్ఏటీ కి ఉందన్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియ ఎక్స్ఏటీ ఆన్ లైన్ డాట్ ఇన్ (xatonline.in)లో రిజిస్ట్రేషన్ జరుగుతోందన్నారు. భారతదేశం అంతటా 250 కంటే ఎక్కువ అగ్రశ్రేణి బీ పాఠశాలలు ఎక్స్ ఏ టి పరీక్షని ఆమోదిస్తాయన్నారు. సమగ్రమైన, ఆప్టిట్యూడ్ ఆధారిత మూల్యాంకన నమూనా ద్వారా నిర్వహణ ప్రతిభ ఉంటుందన్నారు. ఎక్స్ ఏ టీ భారతదేశంలో 75 కి పైగా సంవత్సరాల వారసత్వం కలిగిన ఏకైక ఎంబీఏ /పీ జీ డీ ఎం ప్రవేశ పరీక్ష అని, ఇది మేనేజ్ మెంట్ విద్యలో రాణించాలనుకునే అభ్యర్థులకు గోల్డెన్ స్టాండర్డ్ గా గుర్తింపు తెచ్చుకుందన్నారు. ప్రారంభం నుండి ఈ పరీక్షను నిర్వహిస్తున్న ఎక్స్ ఎల్ ఆర్ ఐ , స్టూడెంట్ సెంట్రిక్ ఇంటిగ్రేషన్ తో పాటు విద్య మరియు పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి నిరంతరం పరీక్షను స్వీకరించిందని చెప్పారు. ఎక్స్ ఏ టీ 2026 పరీక్ష భారతదేశంలోని 100 కి పైగా నగరాల్లో నిర్వహిస్తామని, ఇది మెట్రోపాలిటన్ మరియు నాన్ మెట్రోపాలిటన్ ప్రాంతాల అభ్యర్థులకు కూడా సమాన అవకాశాల్ని అందిస్తుందని తెలిపారు.

# మున్సిపల్ మంత్రి నారాయణతో భేటీ అయిన టిడిపి నాయకులు



**పెడన,జూలై 22 (వార్తాప్రభ) :** మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు తో పాటు ఇతర నాయకులు ప్రత్యేకంగా కలిశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యకర్తల సమావేశం కార్యక్రమం అనంతరం తోటమూల లోని పార్టీ కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ నాయకులను మంత్రికి పరిచయం చేశారు. మంత్రిని కలిసిన వారిలో జడ్పిటిసి నగేష్ మండల పార్టీ అధ్యక్షుడు సలపాటి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి సీరం ప్రసాద్ తదితరులు నారాయణను కలిశారు.

# బాధ్యతలు స్వీకరించిన నందమూరు విశాల సహకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ



**పెడన,జూలై 22 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని నందమూరు విశాల సకార పరపతి సంఘం త్రిసభ్య కమిటీ బాధ్యతలు స్వీకరించింది. చైర్మన్ గా టిడిపికి చెందిన మన్నే శ్రీనివాసరావు పర్సన్ లుగా మట్టా సుబ్రహ్మణ్యశ్వరావు పరసా వెంకటేశ్వరావు పదవి బాధ్యతలు స్వీకరించారు. నందమూరు సంఘానికి రాష్ట్రస్థాయిలోనే మంచి పేరు ఉంది. ఆ పేరును మరింత ఇనుమడింప చేయవలసిన బాధ్యత నూతన పాలకవర్గం మీద వుంది. ఈ సొసైటీ 7 గ్రామాల పరిధిలో విస్తరించి ఉంది. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ కమిటీ తోపాటు సొసైటీ సీఈవో యార్లగడ్డ రామ్మోహన్ రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కమిటీ నియామకానికి సహకరించిన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కు మన్నే శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వమత సౌభ్రాతత్వంతో మువ్వన్నల జెండా...



**గుడ్లవల్లేరు,జూలై 22 (వార్తాప్రభ) :** భారత దేశ సర్వమత సౌభ్రాతత్వం వర్ధిల్లే విధంగా మువ్వన్నల జెండాలో ఒదిగి ఉందని గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల అధినేత శింగంశెట్టి ఆదినారాయణ అన్నారు. మంగళవారం ఆయన జాతీయ జెండాను విద్యార్థులతో కలిసి ఎగురవేసి జెండా వందనం చేశారు. జాతీయ జెండాను ఆగస్టు 15వ తేదీన ఎగుర వేసేందుకు తీర్మానించిన చరిత్ర కలిగిన ఇదే రోజును కూడా విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188